## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:301 | మంగళవారం జూన్ 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు నోటిఫికేషన్



ఏపీ సహా 10 రాష్ట్రాల్లోని రాజ్యసభ స్థానాలకు, మూడు రాష్ట్రాల శాసన మండలి స్థానాల కు ఈసీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ స్థానాలతో పాటు పదవీకాలం ముగియకుండానే ఖాళీయైన మూడుస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో మొత్తం 27 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి ఈ నెల 8వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. బిహార్‌లోని తొమ్మిది రాష్ట్ర శాసన మండలి స్థానాలకు ఎన్నికలు జరగనుండగా ఒక స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

## 30 ఏళ్లలో తొలిసారి.. 'టెర్రర్ ఫ్రీ మంత్'గా మే



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో ఒక్క ఉగ్రవాద సంబంధిత హత్య గానీ, దాడి గానీ జరగని నెలగా 'మే 2026'ను అధికారులు గుర్తించారు. గత 30 ఏళ్లలో ఎలాంటి ఉగ్ర చర్యలు జరగని మాసం అంటూ లేదని ఏదీ లేదని, తొలిసారి ఈ మే నెలలో ఒక్క దాడి కూడా జరగలేదని వారు పేర్కొన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లో కేవలం 12 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదయ్యాయి. అయితే, వీటిలో సామాన్య పౌరులెవరూ చనిపోలేదు. అత్యధికంగా 2000 సంవత్సరం మే నెలలో 288, 2001 మేలో 300 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదయ్యాయి.
2001లో జమ్మూ కశ్మీర్ లోని పలు ప్రాంతాల్లో దాదాపు ప్రతిరోజూ ఉగ్ర ఘటనల్లో పౌరులు, ఉగ్రవాదులు, భద్రతా సిబ్బంది మరణించేవారు. రోజులు గడుస్తున్న కొద్దీ మరణాల తీవ్రత క్రమంగా తగ్గుతున్నప్పటికీ హింసాత్మక ఘటనలు మాత్రం కొనసాగుతునే ఉండేవి. 2002లో మేలో ఉగ్రవాద సంబంధిత హత్యల సంఖ్య -288గా ఉండగా.. పేజి 2లో ▶

## స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు అవాస్తవం: అజయ్ జైన్

- డీఎస్సీలో 431 పోస్టులు స్పోర్ట్స్ కోటాకు
- 3,600 మంది దరఖాస్తులు
- 382 మంది మెరిట్ ఆధారంగా ఎంపిక
- 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయి
- ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని స్పష్టం
- అన్ని ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడి
- స్పోర్ట్స్ కోటా ఎంపికలు సక్రమంగానే జరిగాయని ప్రకటన




2లో

## ఎన్నో పోరాటాల ఫలితమే విశాఖ రైల్వే జోన్:

- ఎన్నో పోరాటాల ఫలితమే రైల్వే జోన్
- లక్షలాది ప్రయాణికులకు ప్రయోజనం
- రైల్వే అభివృద్ధితో ఉత్తరాంధ్ర అభివృద్ధి
- పార్లమెంట్‌లో నిరంతరం పోరాటం చేశా
- ఇచ్ఛాపురం స్టేషన్‌కు రూ.12 కోట్ల అభివృద్ధి
- బ్రిడ్జి సమస్యకు త్వరలో పరిష్కారం




2లో



## వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి



వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఇటీవల ఝార్ఖండ్‌లో పర్యటించిన భట్టి విక్రమార్క.. అక్కడి సీఎం హేమంత్ సోరెన్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు. పార్టీ వ్యవహారాలకు సంబంధించి ఓ నివేదికను రూపొందించారు. ఆ నివేదికను తాజాగా కేసీ వేణుగోపాల్‌కు అందజేశారు.

## డఫాబెట్.. బెట్టింగ్ కేసులో 11 మందిని అరెస్టు చేసిన సీఐడీ



మిగతాది 2లో

హైదరాబాద్: ఆర్థిక నష్టం కలిగిస్తూ, యువత ఆత్మహత్యలకు కారణం అవుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై తెలంగాణ సీఐడీ ప్రత్యేక దృష్టి సారించింది. వీటిపై ఇప్పటికే సిట్ ఏర్పాటు చేసిన సీఐడీ.. ఓ కేసు దర్యాప్తులో భాగంగా అంతర్జాతీయ బెట్టింగ్ రాకెట్‌ను ఛేదించింది. బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 'డఫాబెట్' వేదికగా మోసాలకు పాల్పడుతున్న 11 మందిని సీఐడీ అధికారులు అరెస్టు చేశారు.

## లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలా?: పవన్



- పరిశ్రమలు పన్నులు తప్పనిసరిగా చెల్లించాలి: పవన్
- పంచాయతీ పన్ను బకాయిలపై ఆగ్రహం
- ఆంధ్రా పేపర్ మిల్స్‌కు రూ.19 కోట్లు బకాయిలు
- విద్యాసంస్థల వద్ద కూడా భారీ బకాయిలు
- పన్నులు వసూలైతే రూ.5,400 కోట్ల ఆదాయం
- రాజకీయ ఒత్తిళ్లకు లొంగొద్దు
- ప్రత్యేక డ్రైవ్‌తో పన్నుల వసూళ్లు
- సీఎంతో, మంత్రివర్గంతో చర్చిస్తా: పవన్

అమరావతి: పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు సరిగా పన్నులు చెల్లించకపోవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ అధికారులతో గ్రామపంచాయతీలకు రావాల్సిన పన్నులపై పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. లాభాలు సంపాదించే పరిశ్రమలు పంచాయతీలకు పన్నులు చెల్లించకపోతే ఎలా? అని అసహనం వ్యక్తం చేశారు.
"గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటి?. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టింది. విద్యాసంస్థలకు సంబంధించి కూడా భారీగా బకాయిలు ఉన్నాయి. రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయి. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్ను వసూళ్ల విషయంలో ముందుకెళ్లాలి. సీఎంతోపాటు మంత్రివర్గంతోనూ నేను మాట్లాడతా. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్ను వసూళ్ల కార్యాచరణ చేపట్టాలి"అని అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## మహారాష్ట్ర సీఎంతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ..

**పెట్టుబడులు, విద్యావిధానాలపై చర్చ**

- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కోరిన లోకేశ్
- ఏఐ హబ్‌గా వైజాగ్ ఎదుగుతోందని వెల్లడి



మిగతాది 2లో

- మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌తో లోకేశ్ భేటీ
- పెట్టుబడులు, విద్యా సంస్కరణలపై చర్చ
- స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు వివరించిన లోకేశ్
- మహారాష్ట్ర ఉత్తమ విధానాలపై ఆరా
- ఎయిర్‌ట్రంక్ సీఈవోతో సమావేశం

## ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదు




మిగతాది 2లో

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం పౌరుల హక్కులను హరించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వ్యక్తుల కుటుంబాల్లోకి తొంగిచూసి, బెదిరించి లొంగదీసుకోవాలని చూశారని మండిపడ్డారు.

## కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది: టీజీపీఎస్సీ ఛైర్మన్



మిగతాది 2లో

హైదరాబాద్: తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదని, టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేసేవారు ఎప్పుడూ ఉంటారని అన్నారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు.

# సంపాదకీయం

## చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు.

పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు.

వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది?

మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా?

నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట!

జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు.

..నువ్వు ఆరోపణ చేయడం– నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం.తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి. తన తాత రాజారెడ్డి హత్య, తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదాలను ప్రస్తావించడం ద్వారా జనం మరచిపోయిన విషయాలను ఆయన గుర్తుచేశారు. తమ కుటుంబంలో జరిగిన హత్యలతో పాటు కొన్ని దశాబ్దాలుగా తెలుగునాట జరిగిన అనేక హత్యల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పే ప్రయత్నం చేయడం ద్వారా 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే సామెతను గుర్తుచేశారు. నిజానికి జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి గురించి ఈ తరానికి తెలియదు. ఆయనను ఎవరు.. ఎందుకు హత్య చేశారో కూడా తెలియదు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన రాజశేఖరరెడ్డిని మహా నేతగా భావిస్తున్న ఈ తరం వారికి ఆయనకు కూడా ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సంగతి తెలియదు. ఇప్పుడు పాత విషయాలను ప్రస్తావించడం ద్వారా తండ్రీ తాతల నేపథ్యం గురించి ఈ తరం వారు తెలుసుకొనే పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. వైసీపీ అంటే గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో తరచుగా చురకలంటిస్తున్నారు. దీంతో జగన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హత్యా రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, తాను మంచోడు కనుకే తాత రాజారెడ్డిని చంపినవాళ్లు ప్రశాంతంగా బతకగలుగుతున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రాజారెడ్డి వర్గీయులు చేసిన హత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడి ఆ తర్వాత తన వర్గీయులతో రాజారెడ్డిని చంపించిన పేర్ల పార్థసారథిరెడ్డి అప్పుడేం జరిగిందో కుండబద్దలు కొట్టారు.మొదట రాజారెడ్డి వర్గీయులు తనపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని, ఆ సందర్భంగా తన శరీరంపై 26 కత్తిపోట్లు పడ్డాయని, తాను చనిపోయాననుకొని వదిలి వెళ్లిపోయారని ఆయన వివరించారు. అనంతరం తన వర్గీయులు రాజారెడ్డిపై దాడి చేసి చంపారని ఆయన జరిగింది జరిగినట్టుగా చెప్పుకొచ్చారు. వైఎస్ కుటుంబం వల్ల తన కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కూడా ఆయన ఏకరువు పెట్టారు. పార్థసారథిరెడ్డిపై జరిగిన హత్యాయత్నం, ఆ తర్వాత జరిగిన రాజారెడ్డి హత్య ఫ్యాక్షన్ రాజకీయాలలో భాగమే! దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇవి జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఇప్పుడు నేను అంత మంచివాడిని, ఇంత మంచివాడిని అని చెప్పుకొంటున్న జగన్మోహన్‌రెడ్డి అప్పట్లో తన తాత రాజారెడ్డిపై దాడి చేసిన వారిని చంపాలనుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా అప్పటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అందరూ కాకాగా పిలుచుకొనే దివంగత వెంకటస్వామి వద్ద ప్రస్తావించారు. 'మా నాన్నను చంపినవాళ్లను చంపుతానని మా వాడు కత్తి పట్టుకొని తిరుగుతున్నాడు. జరగరానిది జరిగితే నా రాజకీయ జీవితం దెబ్బతింటుంది. ఏదైనా సలహా ఇవ్వండి' అని కాకాను రాజశేఖరరెడ్డి అప్పట్లో కోరారు. ఈ విషయాన్ని దివంగత వెంకటస్వామి ఓ సందర్భంలో నా వద్ద ప్రస్తావించారు. 'నీ కొడుకుని పులివెందుల పరిసరాల్లో ఉండనివ్వొద్దు' అని తాను రాజశేఖరరెడ్డికి సూచించినట్టు కాకా తెలిపారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఇప్పుడు చెప్పుకొంటున్నట్టుగా అంత మంచోడు కాదని స్పష్టమవుతోంది. తండ్రి రాజశేఖరరెడ్డి అడ్డుపడి ఉండకపోతే జగన్‌రెడ్డి చేతులకు కూడా రక్తం అంటి ఉండేదన్నమాట! కత్తి చేతబట్టినవాడు ఆ కత్తికే బలవుతాడు అని అంటారు. అప్పట్లో రెండు వర్గాలకు నాయకత్వం వహించిన రాజారెడ్డి, పార్థసారథిరెడ్డి ఫ్యాక్షన్ దాడులు జరిపించారు. రాజారెడ్డి మరణించగా, పార్థసారథిరెడ్డి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇదంతా గతం. నిజానికి గురువారంనాడు ఏబీఎన్ డిబేట్‌లో పార్థసారథిరెడ్డి పాల్గొనే వరకు ఆయనే రాజారెడ్డిని చంపిన వారికి నాయకుడు అని ఈ తరానికి తెలియదు. రాజారెడ్డి హత్యా రాజకీయాలు చేసేవారన్న విషయం కూడా తెలియదు. ఇప్పుడు జగన్‌రెడ్డి పుణ్యమా అని వైఎస్ కుటుంబ నేర చరిత్ర గురించి తెలుసుకొనే అవకాశం ఈ తరానికి లభించింది. 2019--2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం' అంటే ఏమిటో ఇప్పుడు జనబాహుళ్యానికి మరింతగా అర్థమవుతోంది.

**పాపాలే.. శాపాలై!**

తన తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంపై ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయని జగన్‌రెడ్డి తాజాగా చెప్పడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో హైలెట్! ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి తన తండ్రి రాజశేఖరరెడ్డి మరణంపై అనుమానాలు ఉన్నాయని ఒక్కసారి కూడా చెప్పలేదు. నాటి సంఘటనపై విచారణ జరిపించే ఆలోచనా చేయలేదు. రాజశేఖరరెడ్డి మరణం వల్ల ప్రజల్లో పెల్లుబికిన సానుభూతిని తన రాజకీయ పరమపద సోపానానికి వాడుకున్న జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే అన్నీ మరచిపోయారు.

## డఫాబెట్.. బెట్టింగ్ కేసులో 11 మందిని అరెస్టు చేసిన సీఐడీ

మొదటిపేజీ తరువాయి
కరీంనగర్‌కి చెందిన ఓ బాధితుడు డఫాబెట్‌లో దాదాపు రూ.10లక్షలు మోసపోయిన కేసులో దర్యాప్తు ప్రారంభించిన సీఐడీ.. న్యూ దిల్లీ, గుజరాత్, పంజాబ్‌కు బృందాలను పంపి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో ఒక అఫ్గానిస్థాన్ దేశస్థుడు సహా 11 మందిని అరెస్ట్ చేశారు. వీరంతా బెట్టింగ్ నిర్వాహకులని సీఐడీ చీఫ్ చారు సిన్హా తెలిపారు. నిందితుల నుంచి 3 కార్లు, 8 ల్యాప్‌టాప్‌లు, 26 మొబైల్స్, 5 పాస్‌పోర్టులు, రూ.3.21లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై ఏపీ, గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణలో 225 కేసులు ఉన్నట్లు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదు

మొదటిపేజీ తరువాయి
ప్రజల వ్యక్తిగత గోప్యతను హరించిన కేసీఆర్‌కు మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. "కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే లక్షల మంది ఫోన్లపై నిఘా పెడతారు. ప్రజల ఫోన్లపై నిఘా పెట్టి ఎవరెవరు ఓటు వేయలేదో తెలుసుకొని వేధిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఫోన్ ట్యాపింగ్ రాక్షసక్రీడలో ఎంతోమంది బలైపోయారు. వ్యవస్థీకృతంగా క్రూరమైన నేరం చేసిన వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు. జడ్జీలు, జర్నలిస్టులు, నటులు, రాజకీయ నేతలు ఇలా అన్ని వర్గాల ఫోన్లను ట్యాప్ చేశారు. బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది"అని అన్నారు.

## కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది: టీజీపీఎస్సీ ఛైర్మన్

మొదటిపేజీ తరువాయి
"మీడియాతో మాట్లాడకపోవడం కంటే మాట్లాడటమే మంచిదని భావిస్తున్నాం. అందుకే, ఇకపై 2, 3 నెలలకోసారి మీడియా సమావేశాలు నిర్వహిస్తాం. పరీక్షల విషయానికొస్తే కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణే ఉత్తమమైంది. ఈ విధానంలో పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నాపత్రం రూపొందించవచ్చు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష నిర్వహణ చాలా క్లిష్టమైంది. పరీక్షల నిర్వహణలో అనేక సంస్కరణలు తెస్తున్నాం. టీజీపీఎస్సీ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే దిశగా వెళ్తున్నాం. ప్రతి నెలా 2, 3 నోటిఫికేషన్లు ఇస్తాం. ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉంది. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలు ఉన్నాయి. జూన్ 2న మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. 3,800 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చింది. 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి" అని బుర్రా వెంకటేశం తెలిపారు.

## స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు అవాస్తవం: అజయ్ జైన్

మొదటిపేజీ తరువాయి
అమరావతి: డీఎస్సీ 2025 నియామకాల్లో స్పోర్ట్స్ కోటాపై వస్తున్న ఆరోపణలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. అవన్నీ అవాస్తవాలని స్పోర్ట్స్ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ స్పష్టం చేశారు. 2024 డిసెంబర్‌లో ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని ప్రకటించిందని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను 2–3శాతానికి పెంచామని చెప్పారు. స్పోర్ట్స్ కోటా 65 క్రీడలకు వర్తిస్తుందన్నారు.

"డీఎస్సీ 2025లో 16,347 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. 3 శాతం రిజర్వేషన్‌లో భాగంగా 431 పోస్టులు స్పోర్ట్స్ కోటాకు కేటాయించాం. ఆన్‌లైన్‌లో 3,600 మంది దరఖాస్తు చేసుకున్నారు. మెరిట్ లిస్టులో 382 మందిని స్టేట్ లెవల్ కమిటీ ఎంపిక చేసింది. మరో 39 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. స్పోర్ట్స్ సర్టిఫికెట్లు జారీ చేసేది ఫెడరేషన్లు, అసోసియేషన్లు, వర్సిటీలే. ఆ సర్టిఫికెట్లను క్రీడాశాఖ, శాప్ జారీ చేయదు. స్పోర్ట్స్ కోటా దరఖాస్తుదారుల పత్రాలను అన్ని కోణాల్లో పరిశీలించాం. హైకోర్టులో 69 కేసులు నమోదు కాగా.. 3 కేసులు కొట్టివేసింది. మొత్తం 192 ఫిర్యాదులు అందగా.. అన్ని డిస్పోజ్ చేశాం. స్పోర్ట్స్ కోటాలో ఎంపిక అంతా సక్రమంగా జరిగింది"అని అజయ్ జైన్ తెలిపారు.

## అందుకే సూట్ వేసుకుంటున్నా.. అసలు విషయం చెప్పిన సీఎం విజయ్

తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ (జవీ ఎఊయిఖఎ) మొదటిసారి బహిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. తిరుచ్చిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో తన పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాకుండా ప్రజల సేవకుడిగా పని చేస్తానన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లోనూ ప్రజల మద్దతు లభిస్తుందని దృఢంగా నమ్ముతున్నానని అన్నారు. ఎన్నికల్లో తన విజయాన్ని దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ విజయంతో పోలుస్తున్నారని విజయ్ పేర్కొన్నారు. కానీ తాను అంత గొప్ప నేతతో పోల్చుకోవట్లేదని.. ఎంజీఆర్, అన్నా, పెరియార్ చూపిన మార్గంలో పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర హక్కులు, లౌకికవాదం విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదన్నారు.

డీఎంకే– అన్నాడీఎంకేపై విజయ్ విమర్శలు గుప్పించారు. ఆరు నెలలపాటు మౌనంగా ఉంటామని చెప్పినవారు.. ఆరు రోజులు కూడా మౌనంగా ఉండలేకపోయారని అసహనం వ్యక్తం చేశారు. కుటుంబ రాజకీయాల వల్లే డీఎంకే (ఙవీఖ) ఎన్నికల్లో ఓటమి చవిచూసిందన్నారు. ఇన్నేళ్లుగా వంతులవారీగా మోసం చేస్తున్న రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినప్పటికీ తన ప్రభుత్వాన్ని కూలదోసి అధికారం చేపట్టాలని ఆ పార్టీల నేతలు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. తమిళనాడు రాజకీయాల్లో ఇప్పటికీ ఎప్పటికీ పోటీ డీఎంకే–టీవీకే మధ్యే ఉంటుందన్నారు.

సూట్ ఎందుకు వేసుకోలేదు..?

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి విజయ్ బ్లాక్ అండ్ వైట్ సూట్‌లోనే అన్ని అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారు. బహిరంగ సభకు ఆయన సూట్‌లో రాకపోవడంతో మీరు సూట్ ఎందుకు వేసుకోలేదని ఓ వ్యక్తి ప్రశ్నించాడు.

## వర్షాభావంపై రైతులకు అవగాహన

మొదటిపేజీ తరువాయి
ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 30 ఏళ్లలో తొలిసారి.. 'టెర్రర్ ఫ్రీ మంత్'గా మే

మొదటిపేజీ తరువాయి
2003 మేలో 241, 2004 మేలో 195, 2005 మేలో 188, 2006లో 140గా నమోదయ్యాయి. 2007 నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చిన మరణాలు 2016 తర్వాత మళ్లీ తీవ్రమయ్యాయి. 2024 మేలో ఉగ్ర ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 2025లో 43మంది మరణించారు.

సామూహిక వివాహాల్లో ఎమ్మెల్యే పెళ్లి.. ఎడ్లబండిపై ఊరేగింపు

కాగా, ఈ ఏడాది మొదటి ఐదు మాసాల్లో ఉగ్రవాద సంబంధిత మరణాలు కేవలం 12 నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ మే నెలలో మాత్రం ఒక్క మరణం కూడా సంభవించలేదన్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిరంతరాయంగా కొనసాగుతున్న ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు.. మెరుగైన నిఘా సమన్వయం కారణంగానే ఈ మార్పు సాధ్యమైందని వారు పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చేవారు కూడా తగ్గిపోవడంతో ఈ నెట్‌వర్క్ బలహీనపడుతోందన్నారు. క్షేత్రస్థాయిలో ఉగ్రవాద గ్రూపులు తమ సామర్థ్యాలను తిరిగి నిర్మించుకోకుండా భద్రతా దళాలు నిరోధిస్తున్నాయన్నారు. ఈ ముప్పును పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.

## విద్వేషాలు సృష్టించేందుకు వైకాపా కుట్ర: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యత మాది. గతేడాది యోగాంధ్ర బాగా చేశాం. ఈసారి అమరావతి కేంద్రంగా యోగా కార్యక్రమాలు చేపడతాం. రోజుకు అరగంట వ్యాయామం చేస్తే అనారోగ్యాలు రావు. అందరి జీవన ప్రమాణాలు పెరగాలనేది మా కల. పింఛన్లు ఇంటింటికే వచ్చి అందిస్తున్నాం. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఏ సమస్యకైనా ఆన్‌లైన్‌లోనే పరిష్కారం చూపుతున్నాం. పీ4 కార్యక్రమం కింద పేదలను ఆదుకుంటున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం పవన్, నేను కలిసి పని చేస్తున్నాం.

డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తే వైకాపా ఓర్వలేకపోతోంది. రాష్ట్రాభివృద్ధి చూసి.. ఆ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. మత విద్వేషాలు సృష్టించేందుకు కుట్ర పన్నుతోంది. వైకాపా అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నంద్యాలలో వైఎస్ విగ్రహంపై దాడి చేసి.. మాపై నెట్టాలని చూశారు. దాడి చేసిందెవరని ఆరా తీస్తే వైకాపా వాళ్లే చేసినట్లు రుజువైంది. విగ్రహం ధ్వంసం చేశారని అబద్ధాలు చెప్పి.. సానుభూతి కోసం ప్రయత్నించారు. దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## మహారాష్ట్ర సీఎంతో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ..

మొదటిపేజీ తరువాయి
ముంబయి: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.

అంతకుముందు వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోందని, గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్లు పురోగతిలో ఉన్నాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అన్నివిధాల అనుకూలమైనదని మంత్రి చెప్పారు. దీంతో ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని రాబిన్ ఖుదా హామీ ఇచ్చారు.

## ఎన్నో పోరాటాల ఫలితమే విశాఖ రైల్వే జోన్:

మొదటిపేజీ తరువాయి
శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు.

"రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## పేదలకు అత్యధిక పింఛన్లు ఇస్తున్నది కూటమి ప్రభుత్వమే



పాయకరావుపేట గ్రామీణం: దేశంలోనే అత్యధికంగా పేద లబ్ధిదారులకు పింఛన్లుస్తున్నది ఏపీలోని కూటమి ప్రభుత్వమేనని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో సోమవారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామాల్లో సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ప్రతినెలా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలు, ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నేతలు గెడ్డం బుజ్జి, కంకిపాటి వెంకటేశ్వరరావు, చించెలుపు పద్దు, యాళ్ల వరహాల బాబు, వడ్డాది వాసు, బొలిశెట్టి నాగేశ్వరావు, గూటూరు శ్రీనివాసరావు, కేరి పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు బేఖాతరు.. ఎల్బీనగర్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ లీలలు!

•ఫిర్యాదులు రికార్డులకే పరిమితమా? కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం

**జనసముద్రం హైదరాబాద్:**
జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం సైతం ఇక్కడ మొక్కుబడిగా సాగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సర్కిల్ పరిధిలోని బీడీరెడ్డి గార్డెన్ నుండి నంది హిల్స్ వెళ్లే ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ఒక భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్నా, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై స్థానిక కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





### నిబంధనలు బేఖాతరు.. కోర్టు ఆదేశాలకూ గండి!

అక్రమ నిర్మాణాల విషయంలో హైకోర్టు పలు సందర్భాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ఎల్బీనగర్ సర్కిల్ అధికారుల వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని స్థానికులు మండిపడుతున్నారు. రహదారిని ఆక్రమిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ భారీ షెడ్డుపై కాలనీవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### 'ప్రజావాణి' ఫిర్యాదులు బుట్టదాఖలేనా?

బాధిత కాలనీవాసులు ఈ అక్రమ నిర్మాణంపై ప్రజా ఫిర్యాదుల వేదిక 'ప్రజావాణి'లో కూడా పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. అయితే, ఈ ఫిర్యాదులు కేవలం రికార్డుల నమోదుకే పరిమితమవుతున్నాయని, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరిగే ప్రజావాణి అర్జీలకే విలువ లేకపోతే, సామాన్య ప్రజలు తమ సమస్యల కోసం ఎవరిని ఆశ్రయించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి: కాలనీవాసుల డిమాండ్
ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించి బీడీరెడ్డి గార్డెన్ -- నంది హిల్స్ రహదారిపై జరుగుతున్న అక్రమ నిర్మాణ స్థలాన్ని పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తున్న షెడ్డును వెంటనే కూల్చివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని కాలనీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

# పురుషుల పొదుపు సంఘం బలోపేతమే లక్ష్యం : కంచెర్ల కృష్ణమూర్తి

**ఎల్కతుర్తి, జూన్ 01(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షుడిగా కంచెర్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా జనగాని సుభాష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సమితి నాయకులను సభ్యులు ఘనంగా అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కంచెర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ, పురుషుల పొదుపు సంఘం బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. మండలంలోని అన్ని పురుషుల పొదుపు సంఘాల సభ్యులను సమన్వయం చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు



చేపడతామని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సభ్యులకు అవగాహన కల్పించి, వారు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహకారం అందించేందుకు సమితి తరఫున కృషి చేస్తామని చెప్పారు. సంఘ సభ్యుల ఐక్యత, క్రమశిక్షణతోనే సంస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరూ సమితి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవికి ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో సమితిని జిల్లాలో ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కంచెర్ల కృష్ణమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషుల పొదుపు సంఘం సభ్యులు, ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మెప్మాలో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలి

•మెప్మాలో ఉన్న అధికారులను విచారించాలి

•వారే దోషులైతే వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలి

•బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి గత కొన్ని నెలల క్రితం మెప్మాలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దానికి గాను సోమవారం రోజున మళ్లీ ఒకసారి కలిసి జరిగిన





అవినీతిలో కొద్దిమంది ఆర్పీలను మాత్రమే ఎంక్వయిరీ చేశారు.కానీ వారితోపాటు మెప్మాలో ఉన్న అధికారులను కూడా విచారించి వారేదోషులైతే,వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సుమారు ఏడు కోట్ల రూపాయల కుంభకోణం చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా వారిని శిక్షించి ఆ డబ్బులను రికవరీ చేయవలసిందిగా చూడాలని,అదేవిధంగా దీనిలో కొంతమంది అధికార పార్టీ నాయకులకు ఎమ్మెల్యే అండదండలుగా ఉంటూ,ఈ కేసును నీరుగారుస్తున్నారని తమ యొక్క అనుమానం అని,కావున దీని వెనుక ఉన్న ఏ ఒక్కరిని కూడా ఉపేక్షించవద్దని జెసి ని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల కమలాకర్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

•38 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య .

**చేవెళ్ల జూన్ 01 జనసముద్రం న్యూస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం మరియు మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ఈ రోజు చేవెళ్ల మండలం మరియు మున్సిపాలిటీకి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.38,00,618 విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం





జరిగిందన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

•కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

**జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం మరియు రుద్రవెల్లి గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో రాఘవాపురం సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ మరియు రుద్రవల్లి సర్పంచ్ జిల్కపల్లి సరళా అశోక్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియచేసారు.లబ్ధిదారులకు శు



భాకాంక్షలు తెలియజేస్తూ,అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిల్వేరు కవిత మహేష్,ఉపసర్పంచ్ పోలరాజు చిరంజీవి,గ్రామపంచాయతీ కార్యదర్శులు,వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించిన సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు రామిరెడ్డి కుమార్ రెడ్డి,తూర్పునూరి అశ్విని బాలరాజ్ గౌడ్,దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్,కసగొని అరుణ సత్యం గౌడ్,అంకర్ల శ్రీనివాస్,బింగి లావణ్య రమేష్,దొనకొండ శ్రీరాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఈసారపు కృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుశంగల దశరథ,గ్రామ కార్యదర్శి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

---సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు



తెలుపుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామంలోని నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి జాకీర్,ఉప సర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి,రవీందర్,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,పాశం కవితా మహిపాల్,కట్ట వినోద్,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోద్ద శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కల్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన సర్పంచ్ శ్రీనివాసులు

**వెల్దండ,జూన్,02(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలోని చేర్యూర్ గ్రామానికి చెందిన గాండ్ల బాలమణి కృష్ణయ్య కుమార్తె వివాహ సందర్భంగా మంజూరైన 100116/- రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మరియు తహసిల్దార్ కార్తీక్ కుమార్ తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు అనంతరం సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ పేదింటి



ఆడపిల్లల పెళ్లిళ్లు ఆర్థికంగా భారం కాకూడదనే గొప్ప సంకల్పంతో ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు,గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,అలాగే దరఖాస్తు నుండి చెక్కు మంజూరు వరకు గ్రామ పంచాయతీ తరపున పూర్త సహకారం అందిస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్,జిపిఓ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కొండలు,వార్డు మెంబర్ పురుగుల లాలయ్య,కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనరగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన మద్దురి ఈరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సోమవారం రోజున వారి కుటుంబానికి అండగా నిలవాలనె ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కోమిరే శ్రీకాంత్ రూ.5000/-వేల రూపాయలు.బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వడకల శివకుమార్



గౌడ్ రూ.5000/-వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు మద్దురి మహేష్,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగిలిపాక బాలకృష్ణ,ఉపాధ్యక్షులు గోరుకంటి కుమార్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సారాజి,యాదగిరి,సోమరపు శంకర్,వడకాల రామదాస్,కాసుల వెంకటేష్,మద్దూరి నర్సింగరావు,బక్కన్న చంద్రయ్య,మీసాల కుమార్,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కమిషన్ చైర్మెన్ గారిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు తుర్కలపల్లి గ్రామ వార్డ్ సభ్యులు శివప్రసాద్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 1**
ఇ హైదరాబాద్ లోని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి గారిని మరియు కెవిన్ రెడ్డి గారిని మర్యాద పూర్వకం గా వారి కార్యాలయం లో కలసి పలు సమస్యల మీద మాట్లాడినారు
చైర్మెన్ గారు సానుకూలం గా స్పందించారు అని శివప్రసాద్ తెలిపారు శివప్రసాద్ వెంట శ్రీకాంత్ బాలనారి శివ శంకర్ తదితరు ఉనారు



# నూతన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 2**



కూకట్ పల్లి కె.పి.హెచ్.బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం నాడు పరిశీలించారు. ప్రధానంగా గతంలో నిధులు మంజూరూ అయ్యి జరుగుతున్న నూతన పైపు లైనులు ,రోడ్లు పనులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కూకట్పల్లి నియోజకవర్గం లో కేపిహెచ్.బి డివిజన్ కు వందల కోట్ల నిధులు మంజూరు చేయించి నిరుపేదలకు ఉపయోగపడేటట్లు అనేక కార్యక్రమాలు నిర్వహించుకున్నామని ఇందులో ప్రధానంగా నాలుగో ఫేస్ లోఉంటున్న నిరుపేదలకు మరియు ఇతర ప్రాంతాల వారికి ఉపయోగపడేటట్లుగా అత్యాధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అడిగితే కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు ఉంచుకుని ఈ కమ్యూనిటీ హాల్ కు చెత్తాచెదారం బూజులు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇదా అభివృద్ధి? నిరుపేదలకు తక్కువ రుసుముతో వారికి శుభకార్యాలు చేసుకునే విధంగా దీన్ని ఉపయోగించాలని ఉద్దేశంతో కట్టించామని. కనీసం అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు భయపడి ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రాపర్టీలను నిర్వీర్యం చేస్తున్నారని. ఇప్పటికైనా ప్రజలు దీన్ని గమనించాలని కోరారు.. అలాగే మహిళా మండలి భవనం కూడా మహిళలకు ఉపయోగపడే విధంగా నిర్మించామని దాన్ని కూడా ఇదే స్థితిలో తీర్చిదిద్దారని ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో నిరుపేదలకు మంచినీరు ఇబ్బంది రాకుండా పైపు లైనులు వాటర్ ట్యాంకులు నిర్మించడమే కాకుండా ఉచిత మంచినీటిని అందించామని.. ఇప్పుడు నీటి కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజలకు ఉపయోగపడే పార్కులు, సిమ్మింగ్ పూల్స్ ఇండోర్ స్టేడియంలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే కాంగ్రెస్ నాయకులు వాటన్నింటికీ బూజు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కనీసం ప్రజల గురించి కూడా ఆలోచించడం లేదని.. తాను ఎప్పుడూ అభివృద్ధికి సహకరిస్తానని కానీ ఈ విధంగా చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, రాజేష్అ రాయ్, జున్ను సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, భారతి, అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల పొదుపు సంఘం బలోపేతమే లక్ష్యం : కంచెర్ల కృష్ణమూర్తి

**ఎల్కతుర్తి, జూన్ 01 (జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షుడిగా కంచెర్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా జనగాని సుభాష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సమితి నాయకులను సభ్యులు ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కంచెర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ, పురుషుల పొదుపు సంఘం బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. మండలంలోని అన్ని పురుషుల పొదుపు సంఘాల సభ్యులను సమన్వయం చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సభ్యులకు అవగాహన కల్పించి, వారు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహకారం అందించేందుకు సమితి తరపున కృషి చేస్తామని చెప్పారు. సంఘ సభ్యుల ఐక్యత, క్రమశిక్షణతోనే సంస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరూ సమితి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవికి ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో సమితిని జిల్లాలో ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కంచెర్ల కృష్ణమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషుల పొదుపు సంఘం సభ్యులు, ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**





పీర్జాదిగూడలో నిర్వహించిన బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ...బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయి.యువత మన ఆచారాలను,సంప్రదాయాలను పరిరక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది.భక్తులందరికీ బీరప్ప స్వామి ఆశీస్సులు లభించి సుఖశాంతులు,ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కుర్ర శ్రీకాంత్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా పాస్‌బుక్ పోగొట్టుకున్న బాధితురాలి విజ్ఞప్తి

**ఎల్కతుర్తి, జూన్ 1 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కేశవాపూర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్ పోగొట్టుకున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామ శివారులోని సర్వే నంబర్ 242/ూలో గల 11 గుంటల వ్యవసాయ భూమిని చంద్రగిరి కొమురయ్య వద్ద నుంచి ఐలోని అనిత భర్త శ్రీకాంత్ కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్ నంబర్ ఎ2 1030131635, ఖాతా నంబర్ 60575 గల పాస్‌బుక్ జిరాక్స్ చేయించే సమయంలో లేదా ఎల్కతుర్తి నుంచి హనుమకొండకు బస్సులో ప్రయాణించే క్రమంలో తప్పిపోయినట్లు తెలిపారు.ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఎవరికైనా ఆ పట్టా పాస్‌బుక్ దొరికినట్లయితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని బాధితురాలి కుటుంబ సభ్యురాలు నల్ల తీగల మల్లికాంబ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించవలసిన ఫోన్ నంబర్: 9849352471.

# వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**•మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

**మహేశ్వరం, జూన్ 1, జన సముద్రం న్యూస్:**



వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి తెలిపారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో గత 15 రోజులుగా వివోఏలు చేస్తున్న సమ్మెకు ఆమె సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం గత ఎన్నికలలో వివో ఏ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. వివో ఏల జీతాన్ని 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వారికి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా వీఏవోలు చేస్తున్న ఆకలి కేకలు ప్రభుత్వానికి కనబడటం లేదని ఆమె ధ్వజమెత్తారు. ప్రభుత్వం వీవోఏ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉపసర్పంచ్ జోరల రమేష్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజు నాయక్, నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, ఎం ఏ సమీర్,ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, శ్రీను, సుధాకర్ రెడ్డి, కటికల మహేందర్ ముదిరాజ్, ఆజాం, కృష్ణ యాదవ్, వీరి బాబు, దిద్దెల అశోక్, లక్ష్మీనరసింహారెడ్డి, మంత్రి రాజేష్, వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు పద్మ, వీ వో ఏ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో బి,ఆర్.ఎస్ నాయకులు అరెస్ట్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 1:**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా బి ఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ వేముల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అన్నారు, అరెస్ట్ అయిన వారిలో భూక్య రాజ్ కుమార్ నాయక్, ధర్మారం సర్పంచ్ దాసరి మణిదీప్, గుడిమల్ల వెంకటేశ్వర్లు, ఆత్మూరి రాము, పానుగంటి లక్ష్మణ్, చెవుల నరేష్, సుంకరి గోపాల్, సుంకరి భూమేష్ , ఉన్నారు

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదనే ఆరోపణలతో వివాదం చెలరేగింది.గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులను కార్యక్రమానికి ఆహ్వానించకుండా,కాంగ్రెస్ నాయకులు అవమానించారని ఒక వర్గం ఆరోపించింది.ఈ అంశంపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది.సంఘటన స్థలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా,స్థానిక నాయకులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు చేశారు.

# పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడం అత్యంత తృప్తినిచ్చే విషయం





**•ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే,ఎంపీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు సాంప్రదాయబద్ధంగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను సమర్పించారు.పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడం,వారి ముఖాల్లో ఆనందాన్ని చూడటం అత్యంత తృప్తినిచ్చే విషయం.నూతన ఇందిరమ్మ గృహాల్లోకి అడుగుపెడుతున్న కుటుంబాలన్నింటికీ శుభం జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తీ,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించిన సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ

**వెల్దండ,జూన్,02(జనసముద్రం న్యూస్)**



అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు,వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మరియు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి చేత ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు, గత ప్రభుత్వంలో ఇండ్ల పేరుతో రాజకీయం చేశారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గంగాపురం లలిత శ్రీశైలం మరియు కానుగుల భారతమ్మ సాంబయ్య లు గృహప్రవేశాలు చేశారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్నోజు ప్రసాద్, వార్డు మెంబర్లు, ప్రజలు, నాయకులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ మరియు ప్రధాన కార్యదర్శి నియామకం

**జన సముద్రం న్యూస్, జూన్01 జిల్లా స్టాపర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర కమిటీ కే.ఎస్.వి. ఆర్.ఆర్.కుమార్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ గా మరియు రామావజ్జల. రవికుమార్ ని జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ మరియు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ., ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిట్స్ ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్రంలో జర్నలిస్ట్ ల సమస్య ల పై రాజీ లేని పోరాటం చేస్తున్నదని అదేవిదంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.



రామావఝ్జుల రవికుమార్
జిల్లా ప్రధాన కార్యదర్శి



కె.ఎస్.వి.ఆర్.ఆర్.కుమార్
జిల్లా అధ్యక్షులు

# భద్రాద్రికొత్తగూడెగిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిగా శ్రీమతి చందన సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.

**జనసముద్రం న్యూస్ జూన్ 01 జిల్లాస్థాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**





డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి చందనకుఐటీడీఏ కార్యాలయంలో ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ బాధ్యతలు అప్పగించారు. ఐటీడీఏ భద్రాచలం డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా బాధ్యతలు స్వీకరించిన చందన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తమ ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ అభినందించారు.

# బ్రహ్మణపల్లిలో ప్రోటోకాల్ వివాదం.. డిఎస్పి దాక వెళ్లిన పంచాయతీ...

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్న వారిపై గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,మహిళా సర్పంచ్ నిలదీయడంతో సర్పంచ్ భర్తపై ఎదురు దాడి చేసిన సంఘటన బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించబోయే సమయంలో పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి సర్పంచ్ ను పక్కన పెట్టి ప్రారంభోత్సవం చేయగా,స్థానిక పాలకవర్గ సభ్యులు సత్తిరెడ్డిని ప్రోటోకాల్ పాటించాలని నిలదీశారు.దీంతో స్థానిక మాజీ ఎంపీటీసీ కొలను సత్యమణి కలుగజేసుకొని సర్పంచ్ భర్తను నెట్టడంతో తీవ్ర వివాదానికి దారి తీసింది.ఈ ఘటనతో ఇరు వర్గాల మధ్యన స్వల్ప తోపులాట జరిగింది.దీంతో పోలీసు స్టేషన్ లో ఇరు



పక్షాల వారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారు.

### స్థానిక పోలీసుల అత్యుత్సాహంపై డిఎస్పికి ఫిర్యాదు...

స్థానిక పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండానే ఏకపక్షంగా వ్యవహరిస్తూ,పోలీసు స్టేషన్ కు తన భర్తను పిలిపించి తనకు మద్దతుగా వచ్చిన వారిపై సీఐ ప్రభాకర్ రెడ్డి ఎదుట ఓ కానిస్టేబుల్ చేయి చేసుకోవడంపై సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో డిఎస్పి దగ్గరికి వెళ్లి అధికార ఉల్లంఘనకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.దీంతో డిఎస్పి స్పందించి సీఐ ప్రభాకర్ కి ఫోన్ చేసి పూర్తి వివరాలను




అడిగి తెలుసుకున్నారు.పూర్తి విచారణ జరిపి చేయి చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్,పాలకవర్గ సభ్యులు..

గ్రామంలో ప్రోటోకాల్ పాటించకుండా ఓ మహిళ సర్పంచ్ ను అవమానానికి గురి చేస్తున్నారని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి తమ పాలకవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు.

# చిన్నారులపై దాడులు... మల్లెల మడుగులో వీధి కుక్కల నియంత్రణకు డిమాండ్...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1:**

అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు గ్రామ వీధుల్లో సంచరించడానికి సైతం భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఒంటరిగా వెళ్తున్న వారిపై గుంపులుగా దాడి చేస్తూ తీవ్ర గాయాలకు గురిచేస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సంచరిస్తున్న అనేక కుక్కలు తీవ్రమైన చర్మవ్యాధులతో బాధపడుతున్నట్లు కనిపిస్తున్నాయి. వీధి కుక్కలు ఉన్నట్టుండి హఠాత్తుగా చనిపోవడం స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది.కొన్ని కుక్కల శరీరంపై వెంట్రుకలు పూర్తిగా ఊడిపోవడంతో పాటు చర్మం కుళ్లిపోయిన స్థితిలో ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వీటికి ఏదైనా అంటువ్యాధి లేదా వైరస్ సోకి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో 10 నుంచి 20 కుక్కలు గుంపులుగా చేరి గ్రామ వీధుల్లో సంచరిస్తూ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీధి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ, పశు




సంవర్ధక శాఖ, మండల పరిషత్ అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్లు వేయడం, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం, అనారోగ్యంతో ఉన్న కుక్కలకు వైద్య చికిత్స అందించడం, ప్రమాదకరంగా మారిన కుక్కలను సురక్షితంగా పట్టుకుని ప్రత్యేక సంరక్షణ కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామంలో వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర రెవెన్యూ ఔ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ,అర్చక ఉద్యోగ జేఏసీ నాయకులు

**ఎల్కతుర్తి జూన్ 1(జనసముద్రం)**

సోమవారం కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న సరస్వతీ నది అంత్యపుష్కరాల ముగింపు కార్యక్రమానికి హైదరాబాదు నుండి కాలేశ్వరం వెళ్తున్న మార్గమధ్యంలో హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ అండ్ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావులను తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా గత నెలలో రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు కాందూరి కృష్ణమాచారి, చిలకమర్రి శ్రవణ్ కుమార్ చార్యులు, జక్కాపురం



నారాయణస్వామి, భూ పరిపాలన శాఖ కమిషనర్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చక వెల్ఫేర్ బోర్డు సమావేశంలో అర్చక ఉద్యోగుల సంక్షేమం కోసం చేసిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు పాచిక, పరిచారక, అర్చక, ముఖ్య అర్చక, ఉప ప్రధాన అర్చక, ప్రధాన అర్చక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. పలువురు అర్చకులు రిటైర్మెంట్కు చేరువలో ఉన్నప్పటికీ పదోన్నతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక శాఖతో చర్చించి త్వరితగతిన ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కేబినెట్లో ఆమోదించిన 190 పోస్టులకు సంబంధించిన పదోన్నతులను అమలు చేయాలని కోరారు.దేవాదాయ శాఖ ఉద్యోగులకు 3వ గ్రేడ్ ఈవోలు, 2వ గ్రేడ్ ఈవోలు, 1వ గ్రేడ్ ఈవోలుగా ప్రమోషన్లు కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు క్యాడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేసి, ఆలయాల ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ కేటగిరీలలో నియామకాలు చేపట్టాలని సూచించారు.అంతేకాకుండా కాలేశ్వర దేవస్థాన పరిధిలో జరుగుతున్న అంత్యపుష్కరాలకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై అర్చక ఉద్యోగ జేఏసీ తరఫున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- విగ్రహాన్ని తొలగించడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమే...
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1:**

భద్రాచలంలోని భూపతిరావు కాలనీలో సోమవారం జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడారు. అశ్వాపురం మండలంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు



చేయకుండా అడ్డుకున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అంబేద్కర్ విగ్రహ స్థాపనను అడ్డుకునే వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ ఘటన అంబేద్కర్ కు జరుగుతున్న అవమానంగా భావిస్తున్నామని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలు మరియు ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి సెంటర్ పాయింట్లో ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో దళితుల ఆగ్రహానికి అధికారులు, పాలకులు గురికావాల్సి వస్తుందని దాసరి శేఖర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య, కుమార్, రమేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సి. ఎం. ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 1, 2026:**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వహకులు సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ ఆర్ ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహసిల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల కేటాయించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

**లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.**

అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ మెట్రో రైలును ఏర్పాటు చేయాలి.

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, జూన్ 1, జన సముద్రం న్యూస్:**

మహేశ్వరం నియోజకవర్గానికి గతంలో మంజూరు చేసిన 400 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మెట్రో రైలును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని తిరిగి ప్రారంభించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మహేశ్వరంలో ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజల పైన ప్రేమ ఉంటే వెంటనే మెడికల్ కాలేజీ, మెట్రో రైలును మంజూరు చేసి పనులను ప్రారంభించాలని ఆమె కోరారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. కెసిఆర్ మంజూరు చేసిన ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మెట్రో



రైలును రేవంత్ రెడ్డి రద్దు చేయడం సమంజసం కాదని అన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉండాలని ఎన్నికల తర్వాత అభివృద్ధిలో పోటీ పడాలని ఆమె హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మెట్రో రైలు మహేశ్వరం ప్రాంతానికి తెచ్చే విధంగా కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం






- ముఖ్య అతిథులుగా పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు చామకూర మహేందర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పోచారం,ఘట్కేసర్,ఎదులాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అన్నోజిగూడలోని తులిప్ హోటల్లో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,చామకూర మహేందర్ రెడ్డి విచ్చేసి ప్రసంగించారు.పార్టీ బలోపేతాని గురించి పార్టీ సభ్యత్వం గురించి ఈ సమావేశంలో చర్చించి బూత్ సాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందా సంజీవరెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్లు కొండల్ రెడ్డి,ఘట్కేసర్,పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్లు పలుగుల మాధవ రెడ్డి,రెడ్యానాయక్,నాయకులు డొంకిని బిక్షపతి గౌడ్,రమేష్,పన్నాల కొండల్ రెడ్డి,సురేందర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి,సందీప్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు మరియు సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మాజీ ప్రజాప్రతినిధులు,బూత్ కమిటీ సభ్యులు,క్రియాశీల కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల భూములకు భద్రత కలిగించని అధికారులు

**జనసముద్రం న్యూస్ అమడుగురు 1/ 6 /2026**

సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలంలో దాదాపు పది పంచాయతీల్లోన ప్రతి ఒక్క లబ్ధిదారుడు భూమికి చట్టబద్ధత కావాలని తాసిల్దార్ ఆఫీస్ లో ఎన్ని అర్జీలు పెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోతుంది అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు దాదాపు 20



సంవత్సరాలు నుంచి అనుభవంలో ఉన్న రైతులు భూమి సాగు చేస్తూ పంట పెట్టుతూ జీవనం సాగిస్తూ వారి పిల్లల భవిష్యత్తు కోసం భూమిని సాగు చేసుకుంటూ వారు చదువులు కోసం వారి ఆరోగ్యాల కోసం వారికి ఆర్థిక ఇబ్బందులు కోసం భూమి పైన ఆధారపడి ఉన్నారు అటువంటి రైతులను భూమి మీద ఉన్న రైతు పేరు మీద పాస్ బుక్ కాకుండా వేరే వాళ్ల పేరు మీద భూమి పత్రాలు రెవిన్యూ అధికారులు మంజూరు చేశారు అటువంటి వ్యక్తులకు అవకాశం ఇవ్వకుండా భూమి పైన ఉన్న రైతులకు భూపా స్ బుక్కు మంజూరు చేసి పట్టా ఫారం భూమి హక్కు పత్రం ఇవ్వాలని చినగానపల్లి రైతులు మరియు తుమ్మల రైతులు తాసిల్దార్ ఆఫీస్ ముందర ఆర్ సి పి వారి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి అర్జీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్పిపి డివిజన్ ఇంచార్జి మున్నా మండల ప్రధాన కార్యదర్శి శీన ఆర్ సి

# నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం హేయం దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి మార్కాపురం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

●డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్

మార్కాపురం, జూన్ 1 (జన సముద్రం న్యూస్)

నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై స్పందిస్తూ సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ వైఎస్సార్ కేవలం ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు కాదని, కులమతాలకు అతీతంగా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు వంటి సంక్షేమ పథకాల



ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు.

అలాంటి మహానేత విగ్రహాన్ని ధ్వంసం చేయడం కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ప్రజాస్వామ్య విలువలపై దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

ఈ ఘటనకు పాల్పడిన అసాంఘిక శక్తులను, వారి వెనుక ఉన్న సూత్రధారులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ధ్వంసమైన వైఎస్సార్ విగ్రహాన్ని అదే ప్రదేశంలో ప్రభుత్వ వ్యయంతో గౌరవప్రదంగా పునరుద్ధరించాలని కోరారు.

శాంతియుత ఆంధ్రప్రదేశ్‌లో విద్వేష, కక్షసాధింపు రాజకీయాలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, నాయకులు షేక్ అబ్దుల్, షేక్ అల్తాఫ్, షేక్ యాసిన్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో ఘనంగా 'గ్రామ దర్శిని 2.0'..ప్రజల సమస్యలే లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళికలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, మండలంలోని రాజుపాలెం గ్రామంలో సోమవారం రాత్రి 'గ్రామ దర్శిని 2.0' కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో జరుగుతున్న ప్రగతిని ప్రజలకు వివరించడం, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.గత రెండేళ్లుగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రాజుపాలెం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా నాయకులు వివరించారు. భవిష్యత్తులో గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి సమగ్ర ప్రణాళికలను రూపొందించడానికి ఈ గ్రామ దర్శిని వేదికైంది. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల



నుండి పలు వినతి పత్రాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు లంకా సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవరపల్లి వీరాస్వామి చౌదరి మాజీ జడ్పీటీసీ,ఏపూరి దాలయ్య మాజీ ఎంపీపీ, రాజమండ్రి



పార్లమెంట్ అధికార ప్రతినిధి, శ్యాముల్లు జడ్పీటీసీ, మాసిరెడ్డి హరిబాబు సొసైటీ చైర్మన్ మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి మనుబోలు యేసురాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, సమన్వయ కమిటీ సభ్యులు కంపసాటి రామకృష్ణ, కంకిపాటి గంగాధర రావు, మణికల వేములయ్య, నాదెళ్ల వెంకటేశ్వర రావు, దేవరపల్లి ప్రవీణ్, కంకిపాటి క్రాంతి కుమార్ తదితర నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 7వ తేదీన మాచర్లలో జరిగే మెగా పాటల పోటీలను జయప్రదం చేయండి: కళా పరిషత్ అధ్యక్షులు పఠాన్ జాన్ ఖాన్.

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్ 01

మాచర్లః ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గాన గంధర్వులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో సాయంత్రం 7 గంటలకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబులు తెలిపారు.

సోమవారం పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి



ముఖ్య అతిథిగా హాజరైన కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలహాసన్ రావు మాట్లాడుతూ మాచర్లలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.మనిషి దైనందిన జీవితంలో అలసిన మనసుకు సంగీతం ఎంతో హాయినిస్తుందని అన్నారు.కళాపరిషత్ అధ్యక్షులు పఠాన్ జాన్ ఖాన్ మాట్లాడుతూ ఈపోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.12000/-లు, ద్వితీయ బహుమతి రూ.8000/-లు, తృతీయ బహుమతి రూ.5000/-లు,5కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.1000/-ల చొప్పున అదేవిధంగా ఎంపికైన మిగిలిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. 500/- చొప్పున అందజేయడం జరుగుతుందని,ఈ పోటీలలో పాల్గొనదలచిన అభ్యర్థులు జూన్ 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఎంపిక ప్రక్రియకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

పూర్తి వివరాలకు అధ్యక్ష కార్యదర్శు లు పఠాన్ జాన్ ఖాన్ 9573786029,మాగులూరి రాంబాబు 9505453457 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు.ఈకార్యక్రమంలో కోశాధికారి కాశి బోయిన శివశంకర్, కార్యవర్గ సభ్యులు బాహాటం శేషగిరి రాజు,ఒరుగంటి చెన్నకేశవరావు, ఇల్లూరి పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యఫ్ పి ఓ మహిళ రైతులకుశిక్షణ.

జనసముద్రం న్యూస్ అమడగురు 1/06/2026

మండల కేంద్రంలోని అమృత మండల సమైక్య కార్యాలయంలో సోమవారం నాడు ఎఫ్ పి ఓ ప్రతినిధులకు అమృత మండల సమైక్య ప్రతినిధుల ఆధ్వర్యంలో వెలుగు ఏపిఎం భారతి మరియు ఎంపీడీఓ ఎఫ్ పి ఓ ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్య క్రమము గురించి వారు మాట్లాడుతు గ్రామాలలొ మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేసి వ్యవసాయ జీవనోపాధి రైతులకు సంబంధించిన రైతుకూలీల కు సంబంధించి అనేక కార్యక్రమాలను రైతు సంఘాల ద్వారా లబ్ధి చేకూరుతుందని వారు తెలియజేశారు అదేవిధంగా గ్రామాలలో



బాల్యవివాహాలు మొదలగు వాటిని మహిళా సంఘ సభ్యులు రైతులు వాటిని నివారించాలని తెలియజేశారు వ్యవసాయంలో వస్తున్నటువంటి అనేక రసాయనాలు తో కూడుకున్నటువంటి వ్యవసాయం చేయడం వల్ల అనేకరకాల అనారోగ్య పాలవుతున్నారని ఈ రైతు సంఘాల ద్వారా సేంద్రియ వ్యవసాయం కూరగాయలు కిచెన్ గార్డెన్ చిరుధాన్యాలు మొదలగునటువంటివి ఎఫ్ పి ఓ ద్వారా రైతు లకు మార్కెట్ సౌకర్యం అనేక రకాలైనటువంటి కార్యక్రమాల ద్వారా రైతు సంఘాలను బలోపేతం చేయాలని ఎఫ్ఈఓ ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు

ఏపిఎం భారతి ఎంపీడీఓ వారికి అమృత మండల సమాఖ్య ఎఫ్ పి ఓ శిక్షణ కార్యక్రమాన్ని కి ఆహ్వానించి వారిని సాలవతొ పూలమాలతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో సీసీలు ఏపిఎం వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 1

లక్కిరెడ్డిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకులి దప్పేపల్లి గ్రామం, రామాపురం లోని టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగమైన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులు అయిన వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు సచివాలయం అధికారులతో కలిసి



పెన్షన్ పంపిణీ చేసి,వారి బాగోగులు అడిగి తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశవయ్య, మాజీ ఎంపీటీసీ గోవిందు వెంకటేశు, కోనంపేట సర్పంచి లక్ష్మీనారాయణ,యూనిట్ ఇంచార్జ్ బాలే



పెద్ద రెడ్డయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ,బూత్ కన్వీనర్లు, వసంత్ కృష్ణమోహన్ రెడ్డి, పెండెం రామాంజనేయులు, దొండ్ల వెంకటేశు, గోపిశెట్టి రమణ, నాగ ముని, నెంబర్ ఓబులేసు, మురళి రెడ్డి, కాలవ ఆనంద్,యోగాంజుల్ రెడ్డి, వెంకటనారాయణ, రజాక్, గంగయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# తల్లి కూతుర్ల అనుమానాస్పద మృతి

ఉంగుటూరు జనసముద్రం న్యూస్ ప్రతినిధి జూన్ 1:

ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం



నల్లమడు సమీపంలోని జీడి మామిడి తోటల్లో తల్లి కూతుర్ల అనుమానాస్పద మృతి .

అనంతపల్లి కొత్తపేటకు చెందిన కుమార్తె పేరు ఏం వెంకటలక్ష్మి, తల్లి పేరు ఘంటా అంతోభాయ్ గా గుర్తించారు వెంకట లక్ష్మి ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తుంది. ఆమె దివ్యాంగురాలు కావడంతో తల్లి సాయంతో విధులు నిర్వహిస్తుంది తల్లి కుమార్తెలుద్దరూ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరయ్యేందుకు శుక్రవారం ఊరికి వెళ్లారు అప్పటినుండి వీరి జాడ కనబడడం లేదు. జీడి మామిడి తోటలో శవాలుగా కనిపించారు.. ఎక్కడైనా హత్య చేసి ఎక్కడ తీసుకు వచ్చారా,? ఇక్కడే హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు..



మృతదేహాలు కొంత కుళ్ళిన స్థితిలో ఉన్నాయి.

# భీమడోలు బస్టాండ్ లో మహిళ మృతి



ఏలూరు జిల్లా భీమడోలు మండలం భీమడోలు బస్టాండ్ లో బస్సు ఎక్కుతూ మహిళా బస్సు డోర్ లో నుండి జారిపడి మృతి చెందిన మహిళ ఈ సమయంలో మహిళపై బస్సు ఎక్కడంతో ఆమె ఘటన స్థలంలోనే మృతి చెందింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం లో సూపర్వైజర్




అర్ధవీడు జూన్ 1 (జన సముద్రం న్యూస్)

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం ఇన్చార్జి మండల కేంద్రమైన అర్ధవీడు గ్రామంలోని సెక్టారు లో సోమవారం అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమము1-6-2026 నుండి 23-6-2026 వరకు జరుగుతుంది సోమవారం సూపర్వైజర్ డి రమీజావి ఆధ్వర్యంలో 3 సంవత్సరముల నుండి 5 సంవత్సరంల వరకు పిల్లలను అంగన్వాడిలలో ఉంచాలని అంగన్వాడి ముద్దు - కాన్వెంట్ వద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు

# ప్రపంచ బ్రాహ్మణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.






జన సముద్రం న్యూస్ జూన్ 01 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

జూన్ 01 ప్రపంచ బ్రాహ్మణ దినోత్సవం సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకొనే బ్రాహ్మణ సమాజమునకు ప్రపంచ బ్రాహ్మణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝ్ఝ ల. రవికుమార్ తెలియజేశారు.

సర్వేజనా సుఖినోభవంతు.

# ప్రతి సోమవారం బైక్‌పైనే విధులకు వస్తా: బాపట్ల కలెక్టర్

బాపట్ల: ఇంధనం పొదుపుగా వాడాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఇక నుంచి తాను విధులకు ప్రతి సోమవారం బైక్‌పై మాత్రమే వస్తానని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. క్యాంపు కార్యాలయం నుంచి పట్టణంలోని చెంగ్రాయతోటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి శిరస్త్రాణం ధరించి గన్‌మెన్‌తో కలిసి మోటార్ సైకిల్‌పై వచ్చారు. పింఛన్ల పంపిణీ అనంతరం బైక్‌పైనే కలెక్టరేట్‌కు వెళ్లారు. పెట్రోలు, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ తన వాహన శ్రేణిని సగానికి తగ్గించడం సాహసోపేత నిర్ణయమన్నారు. అదే స్ఫూర్తితో తాను కూడా ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు బైక్‌పైనే వస్తానని తెలిపారు. జిల్లా అధికారులు కూడా అలా రావడానికి ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొత్తగా వాహనాలు కొనేవారు విద్యుత్తు కార్లు, బైక్‌లు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇంధన వనరుల సమస్య రాకుండా పొదుపు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## సామాజిక పింఛన్లతో పేద కుటుంబాలకు ఆసరా : కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 1;**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ పేదకుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో సచివాలయ ఉద్యోగులు సోమవారం ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పింఛన్లు ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారులకు అందజేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమం లో సచివాలయం అధికారులు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 5, 22వ వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 1;**
మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. మాచర్ల పట్టణంలోని 5, 22 వ వార్డ్ లలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో క్లస్టర్-3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 82వ బూత్ ఇంఛార్జ్ నర్రా రాముడు, 92వ బూత్ ఇన్చార్జి, తమిశెట్టి ఏడుకొండలు, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, పార్లమెంట్ ఆర్గెనెజర్ సెక్రటరీ మద్దినేటి శాంతి, టిడిపి కార్యకర్త ఆలేటి వాసు, పట్టణ టిడిపి వైస్ ప్రెసిడెంట్ కొమెర సాంబ, సచివాలయం సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.





## ప్రతినెల ఒకటో తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగ



**నెల్లూరు, జూన్, 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

**- .రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
**-డీసీ పల్లి గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం**

ప్రతి నెలా ఒకటో తేదీ రాష్ట్రంలో పింఛన్ల పండుగగా మారిపోయిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.
సోమవారం ఉదయం మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి మంత్రి పంపిణీ చేశారు.
పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ, ప్రతినెలా ఒకటో తేదీ రాష్ట్రవ్యాప్తంగా "పింఛన్ల పండుగ"గా మారిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 62,47,538 మంది లబ్ధిదారులకు రూ.2,720.67 కోట్ల విలువైన పింఛన్లను జూన్ 1వ తేదీ నాటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.
నెల్లూరు జిల్లాలో 2,90,009 మంది లబ్ధిదారులకు రూ.128.30 కోట్లకు పైగా పింఛన్లు అందజేస్తుండగా, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 36,354 మందికి రూ.16.22 కోట్ల విలువైన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. డీసీ పల్లి మండలంలో 376 మంది లబ్ధిదారులకు రూ.16.29 లక్షల విలువైన పింఛన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.
పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనే భరోసా కల్పించేందుకే ప్రతి నెల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని మంత్రి తెలిపారు. పింఛన్ల పంపిణీ విధానంపై లబ్ధిదారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.
మంత్రి వెంట ఆర్డీవో పావని, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, తాసిల్దార్ అనిల్ కుమార్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## తెలికిచెర్లలో పెన్షన్ల పండుగ..లబ్ధిదారులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 1**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామంలో సోమవారం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా, నేరుగా ప్రజల ముంగిటకే చేరుస్తోందని తెలిపారు. "వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత. ప్రతి అర్హుడికి భరోసా కల్పించడమే మా సంకల్పం," అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.
కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వంపై తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## పదో వార్డు లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ



**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 1;**
మాచర్ల టౌన్ లోని పదో వార్డ్ 95వ బూత్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, బూత్ కో కన్వీనర్ పీట్ల రామాంజి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఆర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డా. జి. వెంకటరామి రెడ్డి బాధ్యతల స్వీకరణ



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 01**
కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ (సి సి ఈ) వారి ఉత్తర్వుల మేరకు ఏపీఆర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, నాగార్జునసాగర్కు ప్రిన్సిపాల్గా నియమితులైన డా. జి. వెంకట రామి రెడ్డి సోమవారం (01-06-2026) కళాశాలలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. ఎస్. నయీమ్ బాను నుండి బాధ్యతలను స్వీకరించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం. వెంకట రామి రెడ్డి (మాజీ ఎంపీపీ, మార్కెట్ యార్డ్ చైర్మన్), వై. కేశవ రెడ్డి, పి. సత్తిబాబు, పెళ్లి బుజ్జి, నర్రా గురవా రెడ్డి, సీతా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని నూతన ప్రిన్సిపాల్ డా. జి. వెంకట రామి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.
అదేవిధంగా, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నూతన ప్రిన్సిపాల్ డా. జి. వెంకట రామి రెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ, కళాశాల అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కళాశాలకు సమర్థవంతమైన నాయకత్వం లభించిందని, విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రమాణాల పెంపులో డా. జి. వెంకట రామి రెడ్డి విశేష కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
అలాగే ఏపీఆర్డీసీ బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు అభినందనలు తెలియజేశారు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని డా. జి. వెంకట రామి రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.
కార్యక్రమం అనంతరం హాజరైన ప్రముఖులు, అధ్యాపకులు, సిబ్బంది డా. జి. వెంకట రామి రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## వర్షం దెబ్బకు కొట్టుకుపోయిన శంకుపర్తి రోడ్డు

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని గ్రామస్థుల ఆవేదన పట్టించుకోని అధికారులపై విమర్శలు

**అనంతగిరి జనసముద్రం న్యూస్ ,జూన్ 02**
నిన్న కురిసిన భారీ వడగళ్ల వాన, ఈదురుగాలుల ప్రభావంతో అనంతగిరి మండలం గుమ్మకొట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతింది. ఇటీవల నిర్మించిన రోడ్డు భారీ వర్షానికి తట్టుకోలేక పలుచోట్ల కొట్టుకుపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేపట్టిన పనులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.
శంకుపర్తి గ్రామంతో పాటు సుమారు 10 గ్రామలకు ఈ రహదారే ప్రధాన మార్గం కావడంతో ప్రజలు నిత్యం ఈ దారినే రాకపోకలు సాగిస్తున్నారు. అయితే ఒక్కరోజు వర్షానికే రోడ్డు పూర్తిగా దెబ్బతినడం పనుల నాణ్యతపై అనేక అనుమానాలకు తావిస్తోంది.
రహదారిపై వేసిన మట్టి, కంకర పూర్తిగా కొట్టుకుపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు మరియు అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ ప్రజల కథనం ప్రకారం, రోడ్డు నిర్మాణ సమయంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం, నీరు వెళ్లే మార్గాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లే వర్షపు నీరు రహదారిపై





ప్రవహించి మొత్తం రోడ్డు కొట్టుకుపోయిందని చెబుతున్నారు. పనులు పూర్తయిన వెంటనే రహదారిలో లోపాలు కనిపించినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.
"ప్రజల డబ్బులతో నిర్మించిన రోడ్డు ఒక్క వానకే కొట్టుకుపోవడం సిగ్గుచేటు. లక్షల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి చేసిన పనులు ఇంత నాసిరకంగా ఉండటం బాధాకరం. పనుల నాణ్యతపై అధికారులు ఎందుకు పర్యవేక్షణ చేయలేదు? కాంట్రాక్టర్పై ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.
రోడ్డు దెబ్బతినడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కొనసాగితే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని, పూర్తిగా రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నాణ్యత లేని పనులు జరుగుతుండటం వల్ల ప్రజలకు ప్రయోజనం లేకుండా పోతోందని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి రోడ్డు దెబ్బతిన్న కారణాలపై విచారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే శంకుపర్తి గ్రామ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.
"ఒక్క వర్షానికే కొట్టుకుపోయే రోడ్లు కాదు, తరతరాలకు ఉపయోగపడే నాణ్యమైన రహదారులు నిర్మించాలి" అని శంకుపర్తి గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనసేన నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే పెన్షన్ అందజేత





**అనంతగిరి :జనసముద్రం :న్యూస్ 02**
జనసేన పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ చెట్టి చిరంజీవి గారి ఆదేశాల మేరకు, అనంతగిరి మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల అధ్యక్షులు చిట్టం మురళి మండల నాయకులు, పంచాయతీ ఇన్చార్జిలకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి సకాలంలో అందేలా చూడాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్టం మురళి స్వయంగా ప్రతి మండల నాయకుడు, పంచాయతీ ఇన్చార్జికి ఫోన్ ద్వారా సంప్రదించి, పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలని కోరారు.
ఈ పిలుపునకు స్పందించిన అనంతగిరి మండల ఉపాధ్యక్షులు కొర్రా ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ తదితర నాయకులు టోకూరు పంచాయతీ మరియు కొండిబ పంచాయతీలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.
గ్రామాలలోని వృద్ధులు, వికలాంగులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ పెన్షన్ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు.
పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించడం వల్ల తమకు ఎంతో సౌకర్యంగా ఉందని, వయస్సు పైబడిన వారికి, వికలాంగులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.
గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చూసిన ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని అభిప్రాయపడ్డారు.
ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి వద్దకే వెళ్లి సేవలు అందించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.
అనంతగిరి మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని, ప్రతి అర్హుడికి పెన్షన్ అందే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరిస్తారని మండల నాయకులు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ మరియు కూటమి ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నాయని వారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ ఇన్చార్జిలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడానికిఇలాంటికార్యక్రమాలుఉపయోగపడతాయనినాయకులు అభిప్రాయపడ్డారు.

## ద్వారకా తిరుమలలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ పంపిణీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారకా తిరుమల మండలంలో సోమవారం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సకాలంలో



అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు నేరుగా చేరవేసేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛను నగదును అందజేయడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల చూపుతున్న నిబద్ధతను చాటిచెప్పారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టమర్తి రూపేష్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు మెట్టపల్లి మాణిక్యాలరావు, గ్రామ జనసేన అధ్యక్షుడు కోట అంజిబాబు, టిడిపి అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, టిడిపి ఉపాధ్యక్షుడు గువ్వల మావుళ్ళ, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ రావు, అందుగుల రాములు, ఊర్ల శ్రీను, తాటి చిన్ని, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలి:-కలెక్టర్ ఇమాన్షు శుక్ల

- నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలి అంతేకాకుండా వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.



నెల్లూరు, జూన్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ ,తెలుగు గంగ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ , వంశీ కృష్ణ,ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కుమార్, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వేరు వేరు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి మరియు ప్రధమ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.



మంద వెంకట్రావు,
అమరావతి పార్టీ సలహాదారుడు

# అమరావతి పార్టీ సలహాదారుడిగా మంద వెంకట్రావు : నవులూరి శివారెడ్డి వెల్లడి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 1;
అమరావతి పార్టీ సలహాదారుడి గా వినుకొండ వాసి మంద వెంకట్రావు ను అమరావతి పార్టీ వ్యవస్థాపకులు దేగల సైద రాజు నియమించినట్లు అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి సోమవారం వెల్లడించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 1:
ఒంటిమిట్టమండలంపెన్నపేరూరు గ్రామపంచాయతీలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి పంపిణీ చేశారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ కొత్త పింఛన్లు అప్లై చేసుకునేందుకు ప్రభుత్వం వారు అవకాశం కల్పించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్లు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. పెన్న పేరూరు మాజీ సర్పంచ్ బి.లక్ష్మీ నరసయ్య పార్టీ యూనిట్ ఇంచార్జ్ కదిరి



చంద్రపాల్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య జయన్న లక్ష్మీనారాయణ రెడ్డి, పూజలయ్య, సంటయ్య, దిబ్బయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అంటేనే సంక్షేమం





- రూ.4000 నుండి రూ.15000 వరకు పెన్షన్ ఇస్తున్న ఘనత చంద్రబాబుదే
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..

గోకవరం. జన సముద్రం న్యూస్ జూన్ 1.
సంక్షేమాన్ని,అభివృద్ధిని సమపాలల్లో ముందుకు తీసుకువెళ్లగలిగిన సత్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ టిడిపి పొలిట్ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నెహ్రూ వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు ఆయన స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ దేశంలోనే పెన్షన్ అధిక మొత్తంలో ఇస్తున్న రాష్ట్ర ప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఒకేసారి రూ. 4వేలు రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని, అదేవిధంగా రూ. 15 వేలు వరకు చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని ఇది దేశానికే తలమానికమని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, జగ్గంపేట మండల కన్వీనర్ జీను మణిబాబు, తిరుమలయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి భరత్, భూపతిపురం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, ఉంగరాల గణేష్, దొరబాబు, కోడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రమణ చారిటబుల్ ట్రస్ట్ కు దాతలు విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, జూన్ 1;
ఈ విద్యాసంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కాబోతున్న దృష్ట్యా పేద విద్యార్థుల సహాయార్థం విరాళాలు ఇవ్వాలని అనుకుంటున్న దాతలు తమకు తోచినంత సహాయం అందజేసి వారి దాతృత్వం చాటుకోవాలని రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. విరాళాలు ఇవ్వదల్చిన దాతలు రమణ చారిటబుల్ ట్రస్ట్, నవులూరి శివారెడ్డి, సెల్ ఫోన్ నెంబర్.. 97610 88999 లో సంప్రదించగలరని శివారెడ్డి కోరారు.

# ఉచిత వైద్య శిబిరం

తూర్పుగోదావరి/సీతానగరం/జూన్ 1/జనసముద్రం న్యూస్ :స్థానిక కస్తూరిబా గాంధీ ఆశ్రమం నందు రాజమండ్రి రామకృష్ణ మిషన్ మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది రోగులను డా రాయుడు శ్రీనివాస్, సత్యం రమేష్ బాబు పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన పదిమందికి ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి. సుశీల, ఎన్ వెంకట నారాయణ, బండి మంగ, కె శ్రీనివాస్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతపై వైసీపీ పార్టీ అసత్య ప్రచారాలు మానుకోవాలి. యాగంటి



జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 01
తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వైసీపీపై తీవ్ర ఆరోపణలు పెడుతూ నిరుద్యోగ యువతలో అపోహలు సృష్టించే తప్పుడు ప్రచారాలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. పత్రిక సమావేశంలో టీడీపీ నేత యాగంటి మల్లికార్జున రావు నాయకత్వంలో మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల పాలనలో వైఎస్ఆర్‌సీపీ యువతను మోసం చేసిన చరిత్ర ఉన్నట్లు ఆరోపించారు.

**యాగంటి ప్రసంగంలోని అంశాలు.**

వైసీపీ పాలనలో నిరుద్యోగులకు అవకాశాలు ఇవ్వకపోవడం వల్ల యువతలో నిరాశ పెరిగిందని టిడిపి వాదించింది. ఐదేళ్ల పరిపాలనలో న్యాయసహాయాల రాహిత్యంతో ప్రజల గొంతు కత్తివేయబడిందని టిడిపి మండిపడ్డారు.

మెగా డీఎస్సీ పై వైసీపీ చేస్తున్న ఆరోపణలను యాగంటి తప్పుడు, నాయకత్వహీనతతో కూడిన ప్రచారాలుగా కొన్నారు. ఈ అసత్య ప్రచారాలు నిరుద్యోగుల్లో అపోహలను కలిగించాల్సిన రీతిలో ఎదురుచూస్తున్నాయని చెప్పారు.

కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో నియామక ప్రక్రియలు సంపూర్ణంగా పారదర్శకంగా జరిగాయని, ఎలాంటి అవినీతి లేకుండా నియామకాలు జారీ చేయబడ్డాయనీ టిడిపి స్పష్టం చేసింది.

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం కూటమి ప్రభుత్వ ధ్యేయమని, నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యం అని వారు ఉద్ఘాటించారు.

**పట్టికాత్మక వివరాలు**

టిడిపి వర్గాల ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది నియామకాలు జరిగాయని, అదనంగా పోలీస్ శాఖలో 7,000 పోస్టులు, విద్యుత్ శాఖలో 641 అసిస్టెంట్ ఇంజనీరు పోస్టులు సహా వివిధ శాఖల్లో ముచ్చటగా సుమారు 20,000 పోస్టులను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు నిరుద్యోగులకు తక్షణ ఉపశమనం కలిగించాయని పార్టీ వాదించింది.

**వైసీపీ ఆరోపణలపై స్పందన**

యాగంటి సహా ఇతర టిడిపి నేతలు వైసీపీ తరపున చేస్తున్న ఆరోపణలను రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భావోద్వేగాలను ప్రేరేపించే ప్రయత్నమని ఖండించారు. వైసీపీపై పెట్టిన 241 కేసుల్ని వారు విజయవంతంగా ఎదుర్కొన్నాయని, 140 రోజులలోనే మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠనే పెంపొందిస్తున్నదని చెప్పారు.

**నేతల హెచ్చరికలు**

యాగంటి మల్లికార్జున రావు ఎన్నేశారనే ప్రకారం, అసత్య ప్రచారాలను మానాలని, ప్రజల నిస్సందేహ సమస్యలపై నిజాయితీగా కేంద్రంగా మాట్లాడాలని వైసీపీ కు సూచించారు. లేదంటే ప్రజలు తగిన తీర్మానం ప్రకటిస్తారని హెచ్చరించారు.

సభలో పాల్గొన్న నేతలు తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరావు, దుర్గాకుల ప్రసాదరావు, వెంకటేశ్వర్లు, మస్తాన్, పిన్నంశెట్టి కృష్ణ

రంగం విశ్లేషణ

టీడీపీ వాదనలు ముఖ్యంగా పరిపాలనా పారదర్శకత, నియామక ప్రక్రియల వేగం మరియు సుమారు 20 వేల ఉద్యోగాల భర్తీపై కేంద్రీకృతమయ్యాయి. ఇది ఎన్నికల దృక్పథంలో ప్రజల నమ్మకాన్ని ప్రభావితం చేయడానికి ప్రయత్నించబడునే అంశంగా అభివర్ణించవచ్చు. వైసీపీ ఆరోపణలు, మిగతా కేసులు మరియు ప్రతీకార చర్యల వివరాలపై ప్రజలకు స్పష్టత దొరకాల్సిన అవసరం ఉంది.

# దగాడీఎస్సీ కార్యక్రమంతో అట్టుడికిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం








జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 1:-
డి.ఎస్.సి నియామకాలలో జరిగిన అక్రమాలు పై వైఎస్ఆర్సిపి చేపట్టిన దగాడీఎస్సీ కార్యక్రమంతో అన్నమయ్య జిల్లా కార్యాలయం అట్టుడికింది. కార్యక్రమంలో మదనపల్లి
వైసీపీ ఇన్ ఛార్జ్ నిస్సార్ అహ్మద్, పీలేరు ఇంచార్జ్ చింతల రామచంద్రారెడ్డి మరియు వైసీపీ శ్రేణులు కలసి పాల్గొన్న యువజన విభాగం అధ్యక్షుడు హర్ష వర్ధన్ రెడ్డి.

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఫెయిల్ అయ్యారని, మెగా డి.ఎస్.సి లో అక్రమాలు లోకేష్ చలువే అని, సిఎంగా చంద్రబాబునాయుడు చేసిన తోలి సంతకం అక్రమాలకు నిలయంగా మారిందని మదనపల్లె వైయస్ఆర్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. వైయస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్‌కె. ఇర్ఫాన్, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పరిశీలకురాలు అనూష రెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరైనారు. పెద్ద ఎత్తున హజరైన నిరుద్యోగులు, డి.ఎస్.సి మెరిట్ లిస్ట్ కోసం పోరాట చేస్తున్న వారు, వైయస్ఆర్సీపీ యువజన కార్యకర్తలు, విద్యార్థి విభాగం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కూటమి ప్రభుత్వం నిర్వహించిన డి.ఎస్.సి అక్రమాలు నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన మెగా డి.ఎస్.సి ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది "మెగా డి.ఎస్.సి" కాదు, "మెగా అవినీతి ధగా డి.ఎస్.సి" అని

కూటమి ప్రభుత్వపై విమర్శలు గుప్పించారు. మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా అనర్హుడు అని, డి.ఎస్.సి అక్రమాలకు ఆద్యుడు అని ఆరోపించారు. నిజాయితీ నిరూపించు కోవడానికి సి బి ఐ . లేదా సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని మదనపల్లె వైయస్ఆర్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. డి.ఎస్.సి పరీక్షల నిర్వహణ, మార్కుల వెల్లడి, స్పోర్ట్స్ కోటా, మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు పరీక్ష రాయడం, మెరిట్ లిస్ట్ ప్రకటించక పోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. మెరిట్ లిస్ట్ మాయం, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు ఉద్యోగాలను అమ్ముకున్నానే ఆరోపణలు వచ్చాయని వాటిపై విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నారా లోకేష్ పైన వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో రాజీనామా చేసి విచారణ కోరే దమ్ముందా అని సిఎం చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి డి.ఎస్.సి పరీక్ష రాసి ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవడం, అతన్ని ఉద్యోగం నుంచి తొలగించడం, మెరిట్ లిస్ట్ మాయం చేయడం, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని,డి.ఎస్.సి అక్రమాల ద్వారా నిజమైన, నిరుపేద, కష్టపడి పరీక్ష రాసిన వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు రెండు వందల మంది కోర్టును ఆశ్రయించారని, అవకతవకలకు ఇదే నిదర్శనం అన్నారు.

ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, స్టేట్ సెక్రెటరీ ఇర్ఫాన్, మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, ఖాదర్, హేమంత్,పవన్, మిద్దింటి కిషోర్, నాగరాజు రెడ్డి, కొత్తవారిపల్లి మహేష్, శరత్ రెడ్డి, అశోక్ మహమ్మద్ యూనిస్,ఫిరోజ్,ఆనంద్ రెడ్డి,పీలేరు దావూద్, చక్రి, గౌతం, భాస్కర్, బాలాజీ, తంబళ్లపల్లి కిషోర్ కుమార్ రెడ్డి,వాసు దేవత్రెడ్డి,రాజా, అభి,సాయి, దీపు, పూర్ణ, చౌదేపల్లి కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి తో బహిరంగ చర్చకు సిద్ధం - కాకాణి

నెల్లూరు, జూన్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
ఆదివారంసోమిరెడ్డి పొదలకూరు మండలం లో పర్యటిస్తూ, పొదలకూరు అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా అని మాట్లాడారు.

ఇరిగేషన్ పనులలో జరిగిన అవినీతి మీద చర్చకు వచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నా, నిన్ననే మీడియా ముఖంగా ప్రకటించా.

చర్చకు సంబంధించిన వేదిక, తేదీ, సమయాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్ణయిస్తే, దానికి అనుగుణంగా నేను చర్చకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నా. ఈ చర్చకు వేరే వాళ్ళను ప్రతినిధులుగా పంపిస్తానని తోక ముడిచి పారిపోకుండా, సోమిరెడ్డి స్వయంగా వస్తే, పొదలకూరు మండలం అభివృద్ధి గురించి గానీ, సోమిరెడ్డి హయాంలో జరిగిన అవినీతి గురించి గాని, చర్చిద్దాం.

పొదలకూరు మండలంలో గ్రామాల వారీగా ఇరిగేషన్ లో గానీ ,ఇతర పనులలో జరిగిన అవినీతి మీద సంపూర్ణమైన చర్చకు నేను సిద్ధంగా ఉన్నా.

2014 నుండి 2019 వరకు సాగిన టీడీపీ పాలన, ఆ తర్వాత 2019 నుండి 2024 వరకు ఉన్న వైఎస్సార్సీపీ పాలన, 2024 నుండి ఇప్పటివరకు కూటమి పాలన మీద చర్చకు సిద్ధం.

గతంలో సోమిరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఏమి అభివృద్ధి చేశాడు, ఏమి అవినీతికి పాల్పడ్డాడు అనే విషయాల మీద, మీరు చర్చకు వచ్చినా సరే. 2014 నుండి 2019 వరకు నీతిమాలిన పనులు



చేసాం, మేము చర్చకు రాలేమని తోక ముడిచినా, వెనక్కి తగ్గినా, 2019 నుండి స్వీకరిద్దామన్నా నేను సిద్ధం.

2019 నుంచి ఈరోజు వరకు , ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా నేను శాసనసభ్యుడిగా, మంత్రిగా చేసిన అభివృద్ధిని వివరించడానికి సిద్ధంగా ఉన్నా,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఈ రెండేళ్ల కాలంలో సోమిరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో, ఇరిగేషన్‌తో సహా అన్ని పనుల్లో ఎంత మేరకు దోచుకున్నారో ప్రజల ముందు వివరించడానికి నేను సిద్ధంగా ఉన్నా.

నిన్న నావూరు చెరువు ఆయకట్టును పరిశీలించి, చెరువు కట్ట మీద నిలబడే చెప్పాం,చెరువు కట్టమీదనే వచ్చి చూస్తే ఎంత అవినీతి జరుగుతుందో స్పష్టంగా అర్థమవుతుంది, 'మసిపూసి మారేడుకాయ' చేసే ప్రయత్నాలు మాని మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు విసిరిన సవాల్ మేము స్వీకరిస్తున్నాం.

పొదలకూరు మండలానికి సంబంధించిన అభివృద్ధి మీద చర్చకు సిద్ధంగా ఉన్నాం, మీ హయాంలో,మా హయాంలో మొత్తం మీద జరిగిన అవినీతి కార్యకలాపాల మీద కూడా బహిరంగంగా మీడియా, ప్రజలు మరియు రైతుల సమక్షంలో కూర్చొని మాట్లాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం . సోమిరెడ్డి తోకముడిచి పారిపోకుండా చర్చకు సంబంధించిన తేదీ, వేదిక, సమయం ఖరారు చేస్తే వైఎస్ఆర్సిపి చర్చకు సిద్ధంగా ఉందని సవాల్ విసురుతున్నా.

మధ్యవర్తులను లేదా మీ చెంచాలను పంపించి మాట్లాడించడం కాకుండా సోమిరెడ్డి స్వయంగా వస్తే నేను కూడా నేరుగా వస్తా,

ఇద్దరం కలిసి గ్రామాల్లో పర్యటిద్దాం, ఇరిగేషన్ పనుల మీద పర్యటిద్దాం,ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజల సమక్షంలోనే చర్చిద్దాం.

బహిరంగ వేదికను ఏర్పాటు చేసి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి మీడియాని పిలిచి చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నా.

ఇకనైనా వెనకడుగు వేయకుండా, తోకముడిచి పారిపోకుండా, చర్చకు సిద్ధం కావాలని సోమిరెడ్డికి సవాల్ విసురుతున్నా.

# పేదలకు మెరుగైన కంటి చూపు అందించడమే విపిఆర్ నేత్ర సంకల్పం.

## -ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, జూన్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి

పేద ప్రజల కంటి సమస్యలను తీర్చి, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే విపిఆర్ నేత్ర సంకల్పమని శ్రీమతి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.సోమవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడవలూరు మండలం కమ్మపాళెంలో ఏర్పాటు చేసిన విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరంను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, ఈ విపిఆర్ నేత్ర ప్రాజెక్ట్ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలల ప్రాజెక్ట్ అన్నారు. తొలుత ఉదయగిరి నియోజకవర్గంలో ఈ బస్సు ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి 47434 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, అందులో 26434 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు..మొబైల్ బస్సులో అత్యంత ఆధునిక సాంకేతిక పరికరాలు (అడ్వాన్స్డ్ ఎక్విప్‌మెంట్) ఉన్నాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామాల వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేయడమే కాకుండా, కంటి చూపు సమస్య ఉన్న వారికి కేవలం అరగంట లోపలే అక్కడికక్కడే కళ్లద్దాలు అందిస్తున్నట్లు తెలిపారు. మరింత తీవ్రమైన సమస్యలు ఉన్న వారికి నిపుణులైన డాక్టర్లు, టెక్నీషియన్లు తదుపరి చికిత్స కోసం తగిన సలహాలు ఇస్తున్నామని వివరించారు.ఉదయగిరి నియోజకవర్గంలో వచ్చిన అద్భుత స్పందనను చూసి, కేవలం ఒక బస్సుతో ఏడు నియోజకవర్గాలను పూర్తి చేయడం కష్టమని భావించి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరొక బస్సును తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా, కోవూరు





నియోజకవర్గంలోని రామతీర్థం నుండి ఈ రెండో బస్సు సేవలను ప్రారంభించామని చెప్పారు.జిల్లాలో వి.పి.ఆర్ నేత్ర ప్రస్తుతం రెండు ప్రత్యేక బస్సులు ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.

విడవలూరు మండలం లో విపిఆర్ నేత్ర పూర్తి చేశామన్నారు.

మండలంలో గల 15 పంచాయతీలలో 7273 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని ,వారిలో అవసరమైన 4759 మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు..కొడవవలూరు మండలంలో గల 24 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 11 పంచాయతీలలో పూర్తి చేశామన్నారు.కార్యక్రమం ఇంకా కొనసాగుతోందన్నారు..ఇప్పటివరకు 3022 మందికి పరీక్షలు నిర్వహించామని, రెండు వేల మందికి పైగా కంటి అద్దాలు అందజేశామన్నారు.

కోవూరు నియోజకవర్గం లోని 82 గ్రామ పంచాయతీలలో ఇప్పటి వరకూ 26

పంచాయతీలలో విపిఆర్ నేత్ర పూర్తి చేశామన్నారు.అందులో 10295 మందికి కంటి పరీక్ష చేసి ,6760 మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు.తాము రాజకీయాల్లోకి వచ్చింది కేవలం ప్రజలకు సేవ చేయడానికే అన్నారు.విపిఆర్ ఫౌండేషన్ తరఫున జరిగే ఏ కార్యక్రమమైనా పార్టీలకు అతీతంగా జరుగుతుందన్నారు. ఇందులో పార్టీ భేదాలు లేవన్నారు. ఇది పేద ప్రజల కోసం మేము చేస్తున్న సేవ అన్నారు. నెల్లూరు వంటి నగరాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవాలంటే పేద ప్రజలకు సమయం, డబ్బు భారం అవుతాయని, అటువంటి ఇబ్బంది లేకుండా గ్రామాల లో పేదల కుఅందుబాటులోకిఈసేవలనుతీసుకువచ్చామన్నారు. శిబిరంలో పరీక్షలు చేయించుకుని కళ్లద్దాలు పొందిన లబ్ధిదారులు వ్యక్తపరుస్తున్న ఆనందమే తమ సేవా ధృక్పథానికి నిజమైన సార్థకత అని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని నాయకులు కూడా చొరవ తీసుకుని ఈ బస్సు సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఎండలను సైతం లెక్కచేయకుండా విపిఆర్ ఫౌండేషన్ ఛీఫ్ కోఆర్డినేటర్ ఎన్ శంకర్ ఆధ్వర్యంలో, విపిఆర్ నేత్ర టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏవిఎస్ కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో రెండు క్యాంపులను దిగ్విజయంగా నడుపుతున్న వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతగిరి మండలంలో టీడీపీ సీనియర్ కార్యకర్తల నిరాశ వలస నాయకులకు ప్రాధాన్యతపై దుంబరి శ్యామ్ ఆవేదన



అనంతగిరి,: జనసముద్రం :న్యూస్ జూన్ 02:

అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్తలు,యువత,ప్రస్తుతం పార్టీకి దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని మండల టీడీపీ యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మహానాడులో యువనాయకులు నారాలోకేష్ గారు,వై సి పీ పార్టీ నుంచి టీడీపీ పార్టీకి వచ్చిన వలస నాయకులకు టీడీపీ పార్టీలో ఎటువంటి పదవులు ఇవ్వకూడదు పార్టీ కార్యక్రమాలలో ముందు ప్రధాన్యత ఇవ్వకూడదు అని తీర్మానించారు,కానీ టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతగిరి మండలంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు నిజమైన కార్యకర్తల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక మంది కార్యకర్తలు ఇతర పార్టీల నాయకుల వల్ల,టీడీపీ సీనియర్ నాయకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పార్టీ జెండాను భుజాన మోసి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి నాయకత్వంపై విశ్వాసం పెంపొందించిన వారు ఇప్పుడు నిర్లక్ష్యానికి గురవుతున్నారని అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇతర పార్టీలకు చెందిన కొందరు నాయకులు స్వప్రయోజనాల కోసం టీడీపీలో చేరుతున్నారని, అలాంటి వలసవాదులకు అధిక ప్రాధాన్యత లభిస్తోందని శ్యామ్ కుమార్ విమర్శించారు.

సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, ఇటీవల వైసీపీ పార్టీ నుంచి టీడీపీ పార్టీకి చేరిన వలస నాయకులకే పదవులు అవకాశాలు కల్పించడం వల్ల అసలు కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంటోందని చెప్పారు.

మండల స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, సమావేశాల్లో, అధికారిక వేడుకల్లో సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేకుండా కొత్తగా చేరిన నాయకులు ముందుండేలా పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు మనస్తాపానికి గురై పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని పేర్కొన్నారు.

పార్టీ బలపడాలంటే కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు గౌరవం, గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. కేవలం అధికారంలో ఉన్న సమయంలో పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పార్టీ మూలస్థంభాలైన కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయని హెచ్చరించారు.

తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి, క్షేత్రస్థాయిలో పనిచేసిన సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేయాలని దుంబరి శ్యామ్ విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధికి నిజాయితీగా శ్రమించిన వారికి తగిన గుర్తింపు దక్కితేనే కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంటుందని, లేకపోతే భవిష్యత్తులో పార్టీకి నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

అనంతగిరి మండలంలో ప్రస్తుతం నెలకొన్న ఈ పరిస్థితులపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి, సీనియర్ కార్యకర్తలు మరియు కొత్తగా చేరిన నాయకుల మధ్య సమన్వయం సాధించే చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. పార్టీ విజయానికి పునాది వేసిన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఈ విషయం పై మండల తెలుగు యువత అధ్యక్షుడు దుంబారి శ్యామ్ కుమార్ అరుకు నియోజకవర్గం ఇంచార్జ్ సియారీ దొన్ను దొర గారి అలాగే యువ నాయకులు నారా లోకేష్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి సీనియర్ నాయకులకు, యువతకు తగు న్యాయం జరిగే పరిస్థితిని తీసుకొస్తానని తెలిపారు,ఈ విషయం పై తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు,యువత నిస్పహించకుండా ఉండి మన టీడీపీ పార్టీ స్థానిక ఎన్నికల్లో,నియోజకవర్గం ఎన్నికల్లో విజయాలు సాధించించి మన నియోజకవర్గం ఇంచార్జ్ దొన్ను దొర గారికి అరుకు నియోజకవర్గంలో మంచి గుర్తింపుని ఇవ్వాలని

టీడీపీ పార్టీ సీనియర్ నాయకులుకు,యువతకు యువత అధ్యక్షులు శ్యాం కుమార్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నూతన ప్రధాన ఆచార్యులుగా డాక్టర్ . ఎం . హేమాంబర రెడ్డి బాధ్యతలు స్వీకరణ





జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 01

స్థానిక విజయపురి సౌత్ నందుగల ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల నూతన శాశ్వత ప్రధాన ఆచార్యులుగా సోమవారం నాడు ది.01.06.2026 పదవి బాధ్యతలు తాత్కాలిక ప్రధాన ఆచార్యులు ఆలపర్తి జలజ నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. మొదటగా ఆయన 1996 లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని ప్రారంభించారు. తరువాత 2015 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు ఇదే కళాశాలలో బోటనీ లెక్చలర్ గా సేవలందిస్తున్నారు.1997 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇస్తూ , ఎంతోమందిని వైద్య వృత్తిలో కొనసాగటానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏపీఆర్జేసీ/డి సి సెట్ కు సహ సమయకర్తగా పనిచేస్తూ విశేష అనుభవం కలిగి ఉన్నారు. కళాశాల ప్రాంగణంలో ఉంటూ కళాశాల పూర్వ వైభవం తీసుకొని వచ్చి , విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రధానాచార్యులను అభినందించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి
- గండవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



నెల్లూరు, జూన్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

కొడవలూరు మండలం గండవరం గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు

రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందని అన్నారు

ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించడం ద్వారా లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు .

# కొట్టాలపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ..**

జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూన్ 01

బుక్కరాయ సముద్రం మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వివిధ రకాల పెన్షన్ 4000 నుంచి 15000 రూపాయల వరకు భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ చేయడం మన ప్రభుత్వం పేదలకు ఇస్తున్నటువంటి గొప్ప భరోసా అని, ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయమే పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నదని, ఎంతోమంది తమ జీవనోపాధికి, జీవనానికి ఆసరాగా పెన్షన్ ఉపయోగపడుతున్నదని, ప్రజల సంక్షేమం కోసమే నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కొరకు ఎంతో ఖర్చు పెడుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తున్న ఈ మంచి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని తెలిపారు.



ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. పెన్షన్ కార్యక్రమం అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యే సందర్శించి చిన్నపిల్లలకు అందుతున్నటువంటి పౌష్టిక ఆహారము గురించి, ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారు అడిగి తెలుసుకుని, కొన్ని సూచనలు అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారులు, స్థానిక గ్రామ సెక్రెటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంపీపీ దాసరి సునీత, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ, సొసైటీ చైర్మన్ కేసన్న, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుత్రిలో పరిణామాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి సీరియస్



- సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ తో అత్యవసర సమావేశం
- విద్యుత్ సరఫరా, చెట్లు కూలడం, సౌకర్యాల లేమి ఆరా
- రోగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది రాకూడదన్న ఎమ్మెల్యే
- ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశం

జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూన్ 1

ప్రభుత్వాసుపత్రిలోవరుసగా జరుగుతున్న పరిణామాలపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. ఆయన వైద్యాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి సూపరిటెండెంట్ మల్లీశ్వరి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ శ్రీలతో ఆయనతనక్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం గురించి ఆరా తీశారు. వర్షం, ఈదురుగాలుల వలన షెడ్డు కూలడం, చెట్లు పడిపోవడంతో వరుసగా రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయ ఏర్పడిందని వారు వివరించారు. అయితే వెంటనే జనరేటర్ సాయంతో విద్యుత్ పునరుద్ధరణ చేశామన్నారు. కానీ వార్త పత్రికల్లో వస్తున్న వాటి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని వార్డులకు విద్యుత్ సరఫరా ఎందుకు జరగలేదని ఆరా తీశారు. మరోవైపు తరచూ ఆసుపత్రిలో గొడవలు జరగటం, అలాగే వీల్ చైర్లు, స్ట్రెచర్లు వంటివి లేవని వస్తున్న దాంట్లో వాస్తవం ఎంత వరకు ఉందన్నది తెలుసుకున్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించాలని.. రోగులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడైనా ఆర్థికపరమైన అంశాలు ఉంటే.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. గతం కంటే ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయనే అభిప్రాయం ఉందని.. కానీ ఇలాంటి సంఘటనలతో ఆసుపత్రి చెడ్డ పేరు రాకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

# వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తూ అసువులు బాసిన ఉద్యోగస్తుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కారుణ్య నియామక ఉత్తర్వులు.

నెల్లూరు, జూన్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో అందజేశారు.

ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన కే .బాలయ్య కుమారుడు కే .వెంకట వర్మ ను డిజిటల్ అసిస్టెంట్ గా పంచాయతీరాజ్ శాఖ కేటాయిస్తూ కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఏపీఎస్ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ అసువులు బాసిన కే .వెంకట సుబ్బరాజు కుమారుడు కే. మహేష్ కు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్ -2 గా, ఉద్యోగ వసతి కల్పిస్తూ కారుణ్య నియామకం పత్రాలను అందజేశారు

ఏపీఎస్ఆర్టీసీలో డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఆర్ .మనీ కుమారుడు ఆర్ .కిరణ్ కు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా, సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయిస్తూ కారుణ్య నియామక ఉత్తరులను అందజేశారు.

కావలి ఏరియా ఆసుపత్రిలో ఎఫ్ ఎన్ ఓ గా విధులు నిర్వహిస్తూ మరణించిన సిహెచ్. మరియమ్మ కుమారుడు జి .ప్రమోద్ కు ఆఫీస్ అబార్డినేటుగా నియమిస్తూ పశుసంవర్ధ శాఖకు కేటాయిస్తూ సంబంధిత కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.

జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో ఎం ఓ హెచ్ ఎస్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన పెంచల రావు భార్య వై.చంద్రకళకు ఆఫీసు సబర్డినట్టుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు కేటాయిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.



కావలి అగ్నిమాపక శాఖలో ఫైర్ మాన్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఎం. సుధాకర్ రావు కుమార్తె ఎం .మాధురి కి జూనియర్ అసిస్టెంట్ గా హెల్త్, మెడికల్ అండ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.

కారుణ్య నియామక పత్రాలను సంబంధిత వారికి అందించిన తదుపరి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను పై అధికారుల సూచన మేరకు సక్రమంగా నిర్వహిస్తూ ఆయా శాఖల అభ్యున్నతికి సహకరించడంతోపాటు కుటుంబ విలువలనుకాపాడుతూజాగ్రత్తగావిధులు నిర్వహించాలని సూచించారు.

# డీఎస్సీలో అక్రమాలు ముమ్మాటికీ వాస్తవం

## :ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వరుదు కల్యాణి ధ్వజం

**- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , వరుదు కల్యాణి,**
**- మెగా డీఎస్సీని కాస్తా దగా డీఎస్సీగా మార్చేశారు**
**- టెట్, డీఎస్సీ లేకుండా స్పోర్ట్ కోటాలో ఉద్యోగాలా?**
**- డీఎస్సీపై సీబీఐ విచారణ జరిపించాల్సిందే ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్**



**నెల్లూరు, జూన్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

డీఎస్సీలో జరిగిన అక్రమాలపై తాము సంధిస్తున్న ప్రశ్నలకు ప్రభుత్వ పెద్దలు సమాధానమివ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారని, విద్యా శాఖ మంత్రి ఇప్పటి వరకు నోరు మెదపలేదని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ధ్వజమెత్తారు.

**బైజూస్' పేరుతో డైవర్షన్ పాలిటిక్స్.**
**పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ**

జగన్‌గారు విద్యార్థులకు బైజూస్ ట్యాబ్స్ ఇస్తే అందులో అవినీతి జరిగిందని వార్తలు రాయిస్తున్నారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు చేసిన వ్యక్తి.. బైజూస్ ట్యాబ్స్ విషయంలో అవినీతి చేశాడని చెప్తారా ?, డీఎస్సీ అక్రమాలు బయటపడుతుంటే తట్టుకోలేక, వాటిని డైవర్ట్ చేయడానికి ఇలాంటి ఆరోపణలతో బురద జల్లే యత్నం చేస్తున్నారు. ప్రపంచ స్థాయిలో నాణ్యమైన విద్య అందించేందుకు 8వ తరగతి పిల్లలకు ఉచితంగా ట్యాబ్స్ ఇస్తే,ఈ ప్రభుత్వం దాన్ని కూడా నాశనం చేసింది. ట్యాబులు ఇవ్వకపోగా.. మళ్లీ మాపై బురద జల్లుతున్నారు. మా మీద చేస్తున్న కక్షపూరిత రాజకీయాల్ని పిల్లల మీద కూడా చేస్తున్నారు. జగనన్నలా ట్యాబులు ఎందుకు ఇవ్వడం లేదని పిల్లలు ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేక ఇలా బురద జల్లుతున్నారు. కోవిడ్ లాంటి సమయాల్లో ఈ ట్యాబులు పిల్లలకు ఎంతో ఉపయోగపడ్డాయి. ఇప్పుడు వాటిని ఇవ్వకపోగా.. అవినీతి అంటూ బురద జల్లడం మీకే చెల్లింది.

**ఒక్క నవీన్ విషయంలోనే ఎన్నో అనుమానాలు:**

వెబ్ సైట్ లో ఆగస్టు 26న అతని పేరు మెరిట్ లిస్ట్ లో నుంచి తొలగించాక, అతని లాగిన్ కూడా బ్లాక్ చేశారు. సెప్టెంబర్ 2న సర్టిఫికెట్ల ధ్రువీకరణ ఉంది. అతని పేరు ముందుగా బ్లాక్ చేశాక కూడా అతనికి కాల్ లెటర్ ఎలా పంపించారు. ఏ విధంగా అతను సెప్టెంబర్ 2 సర్టిఫికెట్ల ధ్రువీకరణకు వచ్చే అవకాశం ఉంటుంది ? నా లాగిన్ బ్లాక్ చేశారు, నాకు కాల్ లెటర్ రాలేదని మీ దగ్గరికి వచ్చాక అతను కోర్టుకు కూడా వెళ్లాడు. మీరు వ్యూహాత్మకంగా బెదిరించి పక్కనబెట్టారా, అతను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం రాలేదా ఇందులో ఏది నిజమో చెప్పాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు రాలేదని అంటే అతని లాగిన్ ఎందుకు బ్లాక్ చేశారో, అతని ఫస్ట్ ర్యాంక్ ను ఎందుకు డిలీట్ చేశారో చెప్పాలి. ఇది ఆ ఒక్క వ్యక్తికే పరిమితం కాలేదు. ఆ ప్రశ్నాపత్రం కోచింగ్ సెంటర్లకు వెళ్లింది. ఒక్క వ్యక్తిని తొలగిస్తే సమస్య పరిష్కారం కాదు. సమగ్రంగా విచారణ జరిపించాలి. అందులో ఈ వ్యవహారం ఒక్కరికే పరిమితం అయిందా లేక చాలా మందికి వెళ్లిందా అనేది తేల్చాలి. ఇది వైఎస్సార్సీపీ డిమాండ్ మాత్రమే కాదు కొన్ని లక్షల మంది నిరుద్యోగుల కోరిక.

**డీఎస్సీపై సీబీఐ దర్యాప్తు జరిపించాల్సిందే:**

లక్షా 36 వేల ఉద్యోగాలు ఒకేసారి ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది. 3.50 లక్షల మందికి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేక అక్రమాలకు పాల్పడ్డారు. డీఎస్సీలో ప్రతిసారీ మెరిట్ లిస్ట్ ప్రకటిస్తారు. అందరి మార్కుల్నీ వెల్లడిస్తారు. మొదటి మార్కు నుంచి చివరి మార్కు వరకూ పాసైన అందరి వివరాలు ఇందులో ఉంటాయి. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ సిస్టమ్ ల ప్రకారం సెలెక్షన్ లిస్ట్ తయారు చేయాలి. ఆ తర్వాత సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఉద్యోగాల భర్తీ ఉంటుంది. కానీ అభ్యర్థులకు కాల్ లెటర్స్ వ్యక్తిగతంగా పంపించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత కూడా వందల మందికి ఉద్యోగాలు ఇవ్వలేదు. ఎందుకని ప్రశ్నిస్తే మీ ఉద్యోగాల్ని స్పోర్ట్స్, పీహెచ్ కోటా కింద ఇచ్చామని అధికారులు చెప్పారు. నిన్న కోన శశిధర్ కూడా 1:1లో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతి ప్రకారం కొత్తగా స్పోర్ట్స్, పీహెచ్, మహిళా కోటాలో ఎ వచ్చింది కాబట్టి కొందరిని తొలగించామన్నారు. కాల్ లెటర్స్ పంపాక ఈ కోటాలు కొత్తగా ఎందుకు అమలు చేసారు. ఈ విషయం కాల్ లెటర్స్ పంపక ముందు చూసుకోలేదా? హారిజాంటల్ కేటగిరీలో చూసుకుంటే ఉదాహరణకు కడపలో ఉర్దూ పోస్టులు 3 ఉంటే, ఇందులో మొదటి పోస్టు మహిళకు ఇవ్వాలి. రోస్టర్ పాయింట్స్ 587583 లో ఎస్టీలకు ఇవ్వాలి. ఓ అమ్మాయిని, ఇద్దరు అబ్బాయిల్ని పిలిచారు. వీరికి ఉద్యోగాలు ఇచ్చేయాలి. కానీ మెరుగైన ర్యాంక్ ఉన్న అమ్మాయిని కాస్తా 58లో ఇవ్వకుండా 75లో ఇచ్చేశారు.

మహిళా రిజర్వేషన్ ప్రకారం కాకుండా జనరల్ లో ఇవ్వాలని భావించారు. దీని వల్ల ఇద్దరు అబ్బాయిల్లో ఒకరు మిగిలిపోయారు. ఇది హారిజాంటల్ సిస్టమ్ కు వ్యతిరేకం. దీని మీద సదరు ఎస్టీ అభ్యర్థి ప్రశ్నించినా ఫలితం లేక కోర్టుకు వెళ్లాడు. స్పోర్ట్ కోటాలో కూడా గోల్డ్ మెడల్ వచ్చిన వారికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. అందుకే సీబీఐ దర్యాప్తు జరిగి వాస్తవాలు బయటికి రావాలి. ఇలాంటి తప్పులు పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం.

**డీఎస్సీ కాదు ముమ్మాటికీ దగా డీఎస్సీ. :వరుదు కల్యాణి, ఎమ్మెల్సీ**

ఎంతో పారదర్శకంగా చేపట్టాల్సిన డీఎస్సీని ఇవాళ దగా డీఎస్సీగా మార్చేశారు. నిరుద్యోగుల తరఫున వైఎస్సార్సీపీ ముందు నుంచీ చాలా ప్రశ్నలు అడుగుతోంది. స్పోర్ట్స్ కోటాను తీసుకుంటే 2012లో ఓ జీవో విడుదల చేశారు. 29 క్రీడలకు 2 శాతం రిజర్వేషన్ కల్పించారు. 2025 ఏప్రిల్ 18న ఇంకో 36 గేమ్స్ కలిపి మొత్తం 65 క్రీడలకు అవకాశం కల్పిస్తూ జీవో ఇచ్చారు. ఈసారి డీఎస్సీలో 421 మందికి స్పోర్ట్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చారు. 2026 మేలో టెట్, డీఎస్సీ లేకుండా ఉద్యోగాలు ఇచ్చిన వారికి పరీక్ష పెట్టాలని మళ్లీ ఇంకో జీవో ఇచ్చారు. పాత జీవోను రద్దు చేశారు. ఇన్ని మార్పులు ఎందుకు చేస్తున్నారు? అక్రమాలు జరిగినందుకేగా?, టెట్, డీఎస్సీ లేకుండా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం ఏంటి ? ఈ కోటాలో ఇచ్చిన ఉద్యోగాల్లో క్రీడల అర్హతల ప్రాతిపదిక కూడా మార్చేశారు. మెడల్స్ కొట్టిన వారికి కాకుండా ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న వారికి ప్రాధాన్యం ఇచ్చారు. డీఎస్సీ పేపర్ తయారీలో భాగమైన వ్యక్తికే ఫస్ట్ ర్యాంక్ రావడం.. అయినా ఆయన ఉద్యోగానికి ఎంపిక కాకపోవడం ఆశ్చర్యం కలగిస్తోంది. మీడియాతో విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడినా, సూటిగా వేటికీ సమాధానం చెప్పలేదు. అందుకే సీబీఐ విచారణ కోరుతున్నాం.

# పొగాకు వాడకంతో అనారోగ్య సమస్యలు :డి యం హెచ్ ఓ .డా. శ్రీనివాసులు రెడ్డి

**- పొగాకు ఉత్పత్తులకు యువత & ప్రజలు దూరంగా ఉండాలి,, చీజణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి**
**- పొగాకు మానేద్దాం ఆరోగ్యాన్ని గెలుద్దాం పొగాకుతో క్యాన్సర్ ముప్పు**
**- పొగాకు రహిత సమాజం కోసం కృషి చేద్దాం,,, ఈగల్ టీం నోడల్ అధికారి,,, SI హనుమంత్**




**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూన్ 1**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాసరెడ్డి, చీజణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగరెట్టు మరియు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు . కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు .ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి కూడలి వరకు నిర్వహించడమైనది,, పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అన్నారు పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ బి. విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారు అలాగే 15 నుంచి 24 సంవత్సరముల వయసు పిల్లలలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్ ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా యువత మారకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు అగమ్య గోచరం కానుంది.

సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్ కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు , జీర్ణాశయ మరియు జననేంద్రియఅవయవక్యాన్సర్‌కుకారణమవుతున్నాయి.అలాగే బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మరియు జరిమానారూ:200 కూడాణ విధించడం జరుగుతుంది పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ ధూమపానం మరియు పాసివ్ స్మోకింగ్ వలన వల్ల గర్భవతులైన మహిళలు ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందలేరని తెలియజేశారు, సిగరెట్,బీడీ, గుట్కా, పాన్ మసాలా వాటిని సేవించడం వలన, ప్రధానంగా క్యాన్సర్, గుండె జబ్బులు ఊపిరితిత్తులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు

ఈ కార్యక్రమంలో చీజణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి , ఈగల్ టీం SI హనుమంతు, ఆర్ట్స్ కళాశాల NSS అధ్యాపకులు,నాగభూషణ, డా. సుగప్ప,పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో అధికారి నాగరాజులు లక్ష్మి నారాయణ , గంగాధర్ , యన్ హెచ్ యం సిబ్బంది కిషోర్ కుమార్ , ఫణి మరియు జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు మరియు ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు ప్రేమ్,కిషోర్, శశి, మౌనిక, పోలీస్ సిబ్బంది, విద్యాశాఖ విద్యాశాఖ అధికారులు, ఆశలు,, ANMs, వైద్య ఆరోగ్య సిబ్బంది,పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పిలుపునిచ్చారు. సోమవారం ప్రకాశరావుపాలెం కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ద్వారక తిరుమల మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

పార్టీ అభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారే పార్టీకి నిజమైన వెన్నెముక అని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి పేదవాడికి అందేలా చూడాలని, పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో ద్వారక తిరుమల మండల నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాల్లా రత్నంరాజు



**మొగల్తూరు జూన్ 01 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం నక్కవారిపాలెంలో సోమవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాల్లా రత్నంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం డాల్లా రత్నంరాజు మీడియా మాట్లాడుతూ, పేదలు మరియు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కంపెనీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 1:**



ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామంలో సోమవారం పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట టీడీపీ మైనార్టీ అధ్యక్షులు యస్. గఫార్ రహిమాన్, మండలఎస్సీ సెల్ అధ్యక్షులు వి. నరసింహులు పాల్గొని పెన్షన్ దారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీ కొత్త పెన్షన్లకు కొరకు దరఖాస్తు చేసుకోవాలని వారు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నరవకాటిపల్లి గ్రామ సచివాలయం కార్యదర్శి దినేష్, మహిళా పోలీస్ శైలజ, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవ తరగతి ప్రతిభావంతులకు ఫైల్ ప్యాడ్‌ల పంపిణీ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 1/జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతులలో భాగంగా సోమవారం 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఫైల్ ప్యాడ్‌లను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. భారతి, ఉప ఎంపీడీఓ కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి, ఎస్బీఎస్‌డబ్ల్యూ ఉప ఎంపీడీఓ ఎం.వి. రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అచ్చియమ్మ, ఛాయాదేవి, అంగన్‌వాడీ టీచర్లు మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న చందు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 1;**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 25వ వార్డు లో సోమవారం జరిగింది. జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో 25వ వార్డు ఇంచార్జి దొడ్డా చందు (చంద్రశేఖర్) పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.

# పిజిఆర్ఎస్ కు నాలుగు అర్జీలు

**తూర్పుగోదావరి/సీతానగరం/జూన్ 1/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నాలుగు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం ప్రగతిపురం గ్రామానికి చెందిన రాచర్ల గంగరాజు తన ఇంటిపై ఉన్న కరెంటు వైర్లు తొలగించాలని, అలాగే స్థానికంగా లోవోల్టేజ్ సమస్య మరియు లైన్మెన్ నియమించాలని కోరగా, ముగ్గుళ్ళ గ్రామానికి చెందిన రాయుడు కిషోర్ ఇటీవల జరిగిన ఈ సర్వేలో తమ వ్యవసాయ భూమి మూడు ఎకరాల బదులుగా రెండు ఎకరాలే చూపించడం పై దాని సరిచేసి ఇవ్వాలని కోరారు. కాటవరం గ్రామానికి చెందిన ఎర్రబోయిన వెంకట జయ దుర్గారావు తమ ఇంటి ఎదురుగా ఉన్న మరో ఇంటివారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అది తమ ఇంటికి కనిపించే విధంగా ఉందని దాన్ని తొలగించాలని కోరగా, ఇంటి ఎదురుగా ఉన్న వ్యక్తి మద్యం విక్రయించడం వలన స్త్రీలకు ఇబ్బందిగా ఉందని కోరుతూ మరో అర్జీని అందించారని భారతి తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. జూన్ నెలకు సంబంధించిన పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష, వేముల మంగమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పాడైపోయిన ఫ్లెక్సీలు పంటకాలువలోకి.. పర్యావరణానికి ముప్పు






**నరసాపురం, జూన్ 01 జనసముద్రం**
**పశ్చిమగోదావరి ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురం నియోజకవర్గం సీతారామపురం వంతెన ప్రాంతంలోని పంటకాలువల్లో పాడైపోయిన ఫ్లెక్సీలు, బ్యానర్లు మరియు ఇతర వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేయడం ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే గత 15 రోజుల క్రితం సీతారాంపురం వంతెన వద్ద రహదారిపై ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు కారణంగా బస్ యాక్సిడెంట్ కూడా సంభవించింది. అపుడు తొలగించిన ఫ్లెక్సీలు తొలగించి పడవేయడంతో కాలువలో తేలియాడుతున్న ఫ్లెక్సీలు, చెత్త కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటమే కాకుండా పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉపయోగం లేని ఫ్లెక్సీలను కాలువల్లో పడేయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమల పెరుగుదలకు అవకాశం ఏర్పడుతోంది.
వ్యవసాయానికి ఉపయోగపడే పంటకాలువలను చెత్తకుప్పలుగా మార్చకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాలువల్లో ఉన్న ఫ్లెక్సీలు మరియు వ్యర్థాలను వెంటనే తొలగించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డి ఇ గా బాధ్యతలు చేపట్టిన ఆర్.రాములు నాయక్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 1 ;**
మాచర్ల పురపాలకసంఘం లో పదోన్నతిపై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఆర్.రాములు నాయక్ బాధ్యతలు చేపట్టడం జరిగింది. సత్తెనపల్లి లో అసిస్టెంట్ ఇంజనీర్(A.E) గా బాధత్యాలు చేపట్టి పదోన్నతి పై మాచర్ల డి. ఇ గా రావడం జరిగింది.




## కూటమి ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీనే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ
## టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి. ప్రసాద్

**జిల్లా ఇంచార్జి ,జనసముద్రం న్యూస్ ,కొయ్యూరు జూన్ 1:**
కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను పంపిణీ చేస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.
కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామ పంచాయతీలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరాములు, సీనియర్ టిడిపి నాయకులు ఉండ నాగేశ్వరరావు జోగారావు సత్తిబాబు దివానం రాముబాబుతదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పింఛన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ,



ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోందన్నారు. పింఛన్ లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారి గడప వద్దకే సేవలను అందించడం ప్రభుత్వ ప్రజా సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు.
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## కోడిమి గ్రామంలో వైభవంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ..!

- శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాలతో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు
- ఆటోనగర్, జ్యోతి బస్ కాలనీల్లో పాల్గొన్న నాయకులు, అధికారులు

**జనసముద్రం న్యూస్ ,రాప్తాడు/కోడిమి:**
సానిక శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు కోడిమి గ్రామంలోని జ్యోతి బస్ కాలనీ, ఆటోనగర్ ప్రాంతాల్లో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి ముంగిటకే వెళ్లి పింఛన్లను అందజేశారు.
ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యూనిట్



కో-కన్వీనర్ కుమ్మర వన్నూరు స్వామి, కోడిమి గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, ఆటో కాలనీకి చెందిన బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేస్తూ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి



ఉందని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొని, పింఛన్లు సకాలంలో అందుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూన్ 01**
ఐఐటి -రూర్కి ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్2026 ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.
ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం తమ విద్యార్థులకు అలవాటుగా మారిందని, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కూడా జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు.బి. మధుకర్ ఆల్ ఇండియా ర్యాంక్ (ఎ ఐ ర్ ) 171
ఆర్యన్ కుమార్ ఏ ఐ ర్ 641
ఆర్. శ్యాంసుందర్ రెడ్డి ఎ ఐ ర్ 1213వై. వెంకట ప్రణీత్ రెడ్డి ఏ ఐ ర్ 1709
జి. వెంకట జశ్వంత్ రెడ్డి ఏ ఐ ర్ 2000
ర్యాంకులతోపాటు,
2000 లోపు ర్యాంకులు 5 మంది
5000 లోపు ర్యాంకులు 16 మందిమొత్తం 24 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు.
ఈ అద్భుత ఫలితాలతో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల రాయలసీమలోనే అగ్రగామి విద్యాసంస్థగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని ఆయన పేర్కొన్నారు.కళాశాల చైర్‌పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ, జేఈఈ అడ్వాన్స్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొంది, అక్కడ కూడా విశిష్ట ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణ నిరంతర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హేమచందర్, భాస్కర్ రెడ్డి, బషీర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాడు లో ఆధ్యాత్మిక విలువలపై ఉచిత క్లాసులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం,**
**పల్నాడు జిల్లా, జూన్ 1 ;**
శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు నైతిక ఆధ్యాత్మిక విలువలపై ఉచిత క్లాసులు నిర్వహించారు.
స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులలో విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాచర్ల పట్టణంలో మరియు కంభంపాడు గ్రామంలో కూడా ఉచిత క్లాసులు నిర్వహించడం జరుగుతూనే ఉందని తెలియజేశారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా కంభంపాడు గ్రామంలో మే ఒకటో తేదీ నుండి ప్రారంభమైన క్లాసులు జూన్ ఒకటో తేదీ వరకు నిర్విరామంగా స్పోకెన్ ఇంగ్లీష్, మరియు నైతిక ,ఆధ్యాత్మిక విలువల క్లాసులు నిర్వహించారు.
ఈరోజు ముగింపు ఉత్సవాలలో భాగంగా ముఖ్యఅతిథిగా మన మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి మేడం హాజరై ప్రసంగిస్తూ శ్రీరామ కృష్ణ



సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈ విధంగా వేసవి సెలవులలో సమయం వృధా కాకుండా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు నైతిక, ఆధ్యాత్మికల క్లాసులు నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు .విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ మంచిగా ఈ నెల రోజుల్లో శిక్షణ పొందారని స్వామి వివేకానంద సూక్తులతో పాటు మహానుభావులు యొక్క జీవిత చరిత్రలు మరియు జీవితంలో ఇంగ్లీషు ఎలా మాట్లాడాలో క్షుణ్ణంగా ఉపాధ్యాయులు విరూవంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చక్కగా శిక్షణ పొందారాని ఈ సందర్భంగా మేడంగారు తెలియజేశారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కంభంపాడు ఓల్డ్ స్టూడెంట్ దేవుడి పిచ్చయ్య యొక్క సౌజన్యంతో ఈ యొక్క ఉచిత క్లాసులు



నిర్వహించడం జరిగిందని కాబట్టి ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద భావాలను విద్యార్థి దశ నుంచి అలవర్చుకుని మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకొని మహానుభావులు కలలు కన్నా నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ఐ సంధ్యారాణి మేడం , మెట్టు గోవిందరెడ్డి మరియు గ్రామ పెద్దలు చుండూరు సీతయ్య ,కంచర్ల జగన్ , ఎల్నాటి శ్రీనివాస్ రావు ,అన్నపురెడ్డి మట్టా రెడ్డి ,పదిరా ఆంజనేయులు, అన్నపురెడ్డి అంజి రెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బహుమతులు మరియు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సంధ్యారాణి, గ్రామ పెద్దలు మేడం ను ఘనంగా సన్మానించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram